


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం


శ్రీ సత్యసాయి

శుక్రవారం, 23 జనవరి 2026

పేజీలు 17




హుసేన్ పీరా ..
అసిస్టెంట్ కమర్షియల్
టాక్స్ ఆఫీసర్




కష్టపడ్డాడు.. స్వతహాగా ఉద్యోగం తెచ్చుకున్నాడు. అప్పట్లో ఆయన సాధించిన విజయాన్ని గొప్ప సంబరంగా చేసుకున్నారు. అయితే ఆ సంతోషం మూడేళ్ల ముచ్చటగానే మారింది. ఆయనలో కలిగిన అతి ధనాశ సొంత రక్త బంధువులతో కూడా ఛీ కొట్టించుకునే స్థాయికి దిగజారాడు.

- ధన వ్యామోహంతోనే రక్త బంధువులకు మోసం
- ఉమ్మడి ఆస్తిని అన్నదమ్ములకు తెలియకుండా అమ్మేసిన ఘనుడు
- మేజర్ న్యూస్ కథనంతో ఉలిక్కిపడ్డ రామ్ గోపాల్
- తప్పుచేసి తగ్గేదేలే అంటున్న జిఎస్టి అధికారి పీర
- న్యాయం కోసం సీఎం పేషీకి, బాధితులు అధికారి బంధువులు అడుగులు



అన్నీ తెలిసిన తాటిచెర్ల రామ్ గోపాల్
అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి

# అధికార 'బంధు' ద్రోహం!!

ఎవరు ఏమనుకుంటే నాకేంటి అన్నట్లుగా చేయకూడని తప్పులు చేసి ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించుకొని ఆఖరికి అధికార బంధు ద్రోహిగా తన పేరును చిరస్మరణీయం చేసుకుంటున్నాడట అనంతపురంలోని ఓ అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ అధికారి. ఈ అధికారి తన సొంత బంధువులకు చేసిన మోసాన్ని ఇదివరకే "మేజర్ న్యూస్" లో జనవరి 19న **హుస్సేనప్ప ఇదేమి పాడు బుద్ధి** అంటూ ఓ కథనాన్ని ప్రచురించాము.

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అయితే అప్పటికైనా ఆ ఉద్యోగి మారి సక్రమంగా బాధిత రక్త బంధువులకు న్యాయం చేశాడా అంటే తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్లుగా అధికారాన్ని అడ్డం పెట్టి మళ్ళీ తప్పు చేస్తా అయినా తగ్గేదేలే అన్నట్లుగా ఆయన వ్యవహారం తయారైందనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

04



## రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను
# వీలైనంత త్వరగా ప్రారంభించాలి..

**ప్రభుత్వం రీఫర్ కంటైనర్‌కు రూ.10,000/- ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది..**

**ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్..**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం నుంచి రీఫర్ కంటైనర్‌కు రూ.10,000/- ప్రోత్సాహకాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని, ఎగుమతిదారులు రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రైల్వే ద్వారా తాడిపత్రి నుండి జెఎన్?పిటి పోర్టుకు అరటి ఎగుమతులను ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన శాఖ అధికారులు, గుంతకల్లు రైల్వే డివిజన్ అధికారులు, కాన్ కార్ మరియు అరటి ఎగుమతిదారులు, వాటాదారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరటిపండ్ల ఎగుమతికి సంబంధించి ప్రస్తుత పరిస్థితి మరియు రైలు ద్వారా అరటి

మిగతా 2లో



## గుట్టు చప్పుడు కాకుండా
# మీటర్ల అందజేత

**అధికారిక కనుసన్నలలో వ్యవహారం**

**అపార్ట్మెంట్ కు ఎలాంటి అనుమతి లేకుండా మీటర్ల కేటాయింపు**

**భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయని ఆరోపణలు**

04

## చిన్నపాటి నిర్లక్ష్యం
# కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది



**మనిషి జీవితం ఆ కుటుంబానికి విలువైనది**

**ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

కదిరి, మేజర్ న్యూస్: చిన్నపాటి నిర్లక్ష్యం ఆ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని, మనిషి ప్రాణాన్ని కాపాడుకోవడం అవసరమని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. గురువారం కుటాగుల్ల వద్ద ఉన్న ఆర్టీవో కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ అన్ని సమయాల్లో మనం ప్రమాదాల కు గురి కాకుండా చూసు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వాలు మనిషి ఆరోగ్యంతో పాటు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకువచ్చి, ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి జరిగే నష్టం గురించి ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయన్నారు. తనకు కూడా ఒకసారి మోటార్ సైకిల్ లో ప్రమాదం జరిగిందని, హెల్మెట్ పెట్టుకోవడం వల్లే గాయంతో బయటపడ్డానని ఎమ్మెల్యే తనకు జరిగిన సంఘటన గుర్తు చేశారు. అప్రమత్తంగా ఉన్నప్పుడే ప్రమాదాలు జరగకుండా బయటపడవచ్చని ఎమ్మెల్యే కందికుంట సూచిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేయాలా, అన్ని విధాల ఆదుకో వాలా ప్రజలకు అన్ని విధాల

మిగతా 2లో



## ప్రజలు ఏ పార్టీలో ఉన్నా
# సహాయం చేయడం నా బాధ్యత

## వైసీపీ కార్యకర్త పిల్లల చదువులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే

**ఎన్నికల సమయంలో టిడిపి ప్రచారాన్ని అడ్డుకున్న వైసీపీ రాముకి సహాయం చేసిన ఎమ్మెల్యే**

**కరుడుగట్టిన వైసిపి కార్యకర్తకు రూ.50వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**

**శభాష్ ఎమ్మెల్యే అంటూ హర్షం వ్యక్తం చేసిన గుద్దిళ్ళ గ్రామ ప్రజలు**

**గెలుపు ఓటములు సహజం, సమాజంలో ప్రజలే ముఖ్యం ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో టిడిపి అభ్యర్థి సురేంద్రబాబును గుద్దిళ్ళ గ్రామానికి ప్రచారానికి రాకుండా కరుడుగట్టిన వైసీపీ వడ్డే రాము తన సొంత ట్రాక్టర్ ను దారికి అడ్డం పెట్టి టిడిపి

మిగతా 3లో

## హెడ్ నర్సులకు స్టాఫ్ నర్సులుగా పదోన్నతి

### ప్రత్యేకంగా అభినందించిన నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు



అనంతపురం మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న వారికి పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులుగా అప్పని చేస్తున్న హేమలత, నాగమణి, ఉషా బాయ్ లకు హెడ్ నర్సులుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందించారు. వారిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి కేటాయిస్తూ ఉత్తర్వులలో కడప రీజినల్ ఆర్డి రామగిడ్డయ్య ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 38 మందికి హెడ్ నర్సులుగా పదోన్నతి కల్పించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు గురువారం నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ 2 కు తమ జాయినింగ్ రిపోర్ట్ లను అందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వారికి నర్సింగ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ డి పద్మ, వైస్ ప్రెసిడెంట్ భాను లత సెక్రటరీ పి లత లు ప్రత్యేకంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా బాధ్యతలు మరింతగా పెరుగుతాయని వారు స్పష్టం చేశారు.

## స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

### - జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర అంశంపై అవగాహన ర్యాలీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పురపాలిక ఆధ్వర్యంలో ఈనెల24న 4వ శనివారం స్వేచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్ నుండి జే.సి.ఎన్.ఆర్. ఎం కొత్త కూరగాయల మార్కెట్ వరకు జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర అనే అంశంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున మున్సిపల్ వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సేవా సంస్థల ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## రాయంపల్లిలో వీధి దీపాల ఏర్పాటు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని రాయంపల్లి, వ్యాసాపురం, నెరమెట్ల గ్రామ ప్రజల ఆరాధ్య దైవం పర్వతవేశ్వర స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకొని రాయంపల్లి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి బోయ వెంకటేశులు తెలిపారు. ఎంపీడీవో రవి ప్రసాద్, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం పంచాయతీ కార్యదర్శి గ్రామంలోని పలు కాలనీల్లో పంచాయతీ సిబ్బందితో వీధి దీపాల ఏర్పాటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పలు కాలనీలతో పాటు ప్రధాన రహదారి వెంబడి ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రథోత్సవానికి తరలివచ్చే భక్తులతోపాటు స్థానికులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి విద్యుత్ స్తంభానికి కొత్తగా వీధి దీపాలను బిగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం బడి భోజనం నాణ్యతగా ఉండాలి

### ఎంఈఓ 2 తిమ్మప్ప



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడి పిల్లలకు అందించే మధ్యాహ్న బడి భోజనం నాణ్యతగా ఉండాలని ఎంఈఓ 2 తిమ్మప్ప సూచించారు. మండలంలోని చాయాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. నిర్దేశిత మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని భోజన ఏజెన్సీ నిర్వాహకులకు తెలిపారు. పాఠశాలలో గ్యారెంటీ ఎఫ్ ఎల్ ఎన్ కు సంబంధించి రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు అందరికీ తెలుగు, ఆంగ్లము, గణితము నందు సామర్థ్యాలను అభివృద్ధి చేయాలని ఉపాధ్యాయులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం రజాక్ వలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంట నమోదును వేగవంతం చేయండి

### - ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంకటాపురం, బొమ్మలాట పల్లి, చెన్నంపల్లి గ్రామములలో రబి సీజన్ లో రైతు సేవ కేంద్ర సిబ్బంది చేస్తున్న పంట నమోదును వ్యవసాయ శాఖ ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ గురువారం పరిశీలించారు. ప్రతి రోజు ఒక్కొక్క రైతు సేవ కేంద్రము నుండి 100 సర్వే నెంబర్ లను నమోదు చెయ్యాలని మండలము నుండి 1000 సర్వే నెంబర్ లకు తక్కువ కాకుండా నమోదు చెయ్యాలని పంట నమోదు ప్రక్రియను ఫిబ్రవరి 20 వ తేది లోగ పూర్తి చెయ్యాలని రైతు సేవ కేంద్ర సిబ్బంది ని ఆదేశించారు. 16% మాత్రమే పంటను నమోదు చేశారని 10726 ల్యాండ్ పార్సెల్స్ కు గాను 1663 ల్యాండ్ పార్సెల్స్ మాత్రమే చేశారని త్వరితగతిన పూర్తి చెయ్యాలని ఆదేశించారు. 2356 మంది రైతుల యొక్క ఫార్మర్స్ రిజిస్ట్రేషన్స్ పెండింగ్ ఉన్నాయని రైతులకు ఫోన్ ద్వారా



తెలియ జేసి త్వరిత గతిన పూర్తి చెయ్యాలని, రైతుల మొబైల్ లో ఏపీ ఎమ? ఎంస్ 2.0 యాప్ ను డౌన్ లోడ్ చేయుంచాలని ఆదేశించారు. కందులు రూ. 8000 మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయు చున్నదని రైతులు వారి గ్రామములోని రైతు సేవ కేంద్ర సిబ్బంది వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేసారు. సబ్సిడీ తో జింక్ మండల కేంద్రములో అందుబాటులో ఉన్నదని అవసరము ఉన్న రైతులు కొనుగోలు చేయవలెనని తెలియజేసారు.ఆయన వెంట మండల వ్యవసాయధికారి శ్యాం సుందర్ రెడ్డి, రైతు సేవ కేంద్ర సిబ్బంది మధు, మాధవి, కావ్య ఉన్నారు.

## రైలు ద్వారా అరటిపండ్ల రవాణాను వీలైనంత త్వరగా ప్రారంభించాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

రవాణా ప్రధానమైనదని పేర్కొన్నారు. ఇరాన్, ఇరాక్, యుఎఇ మరియు ఇతర మధ్యప్రాచ్య దేశాలకు ఎగుమతి చేయడానికి తాడిపత్రి నుండి జెఎన్‌పిటి పోర్టు వరకు అరటి ఎగుమతులకు సంబంధించి అన్ని ఎగుమతిదారులతో సంభాషించారు. రైలు ద్వారా అరటి రవాణాలో పరిష్కరించాల్సిన అంశాలపై చర్చించారు. అరటి రవాణాకు సంబంధించి ఎగుమతిదారులు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీలకు విద్యుత్ ఛార్జీలపై ప్రోత్సాహకాలు అవసరమని, రీఫర్ కంటైనర్లను ఛార్జ్ చేయడానికి తాడిపత్రి రైల్వే స్టేషన్‌లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని, రవాణా ఛార్జీలు మరియు ఇతర వాటిపై 50 శాతం తగ్గింపును అందించడం ద్వారా లాజిస్టిక్ ఖర్చులను తగ్గించాలని, ప్రోత్సాహకాలు అందించాలని, డెమరేజ్ ఛార్జీలపై సడలింపు ఇవ్వాలని, షిప్?మెంట్ కోసం కదలికను తీసుకోవడానికి సమయ షెడ్యూల్‌ను నిర్ణయించడం చేయాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ఎండ్-టు-ఎండ్ రైలు రేట్లను రూ.1,19,400/- నుండి రూ.1,06,900/- కు తగ్గించినట్లు కాన్ కార్ అధికారి వివరాలను అందించారన్నారు. గుంతకల్ రైల్వే డివిజన్ అధికారులు ఎగుమతిదారులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించారు మరియు ఓడ కనెక్షన్లు తప్పిపోకుండా ఉండటానికి సకాలంలో కంటైనర్లను తీసుకొని డెలివరీ చేయడానికి రైలు షెడ్యూల్?ల కోసం ముందే నిర్వచించిన టైమ్‌టేబుల్‌ను వారికి తెలియజేస్తామని తెలియజేశారు. రైల్వే స్టేషన్‌లోని ప్లగ్ పాయింట్లు సకాలంలో అందిస్తామన్నారు. స్థానిక ఏజెన్సీతో కాన్ కార్ చేయవచ్చని, గత సంవత్సరంలో 80 శాతం డెమరేజ్ ఛార్జీలను మాఫీ చేసినట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణాకు ఉపయోగిస్తున్న హిటాచి సీజ్ చేసిన అధికారులు

### అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల గ్రామ సమీపంలోని పెన్నా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో అనంతపురం జిల్లా కలెక్టర్ ,అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఇసుక తరలిస్తున్న ప్రదేశంపై అధికారులు దాడులు నిర్వహించగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పారిపోవడంతో అక్కడ ఉన్న హిటాచ్ ని సీజ్ చేసి శింగనమల పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య, ఎస్సై విజయ్ విజయ్ కుమార్, అనంతపురం మరియు తాడిపత్రి మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులు ఆదినారాయణ, ఓబుల్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శింగనమల మండలంలో ఎక్కడ నుంచి అయినా అక్రమంగా ఇసుక తరలిపోతుంటే తమకు సమాచారం అందించాలని ప్రజలు గాని రైతులు గాని సమాచారం అందిస్తే తాము కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలి

### ఈ నారీల అవగాహన సదస్సులో పాల్గొన్న శ్రీనిధి ఏజీఎం సాగర్, మేనేజర్ రంగనాథ్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలో వెలుగు కార్యాలయంలో తుంగభద్ర మండల సమైక్యలో నందు శ్రీనిధి ఏజీఎం సాగర్, శ్రీనిధి మేనేజర్ రంగనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, ఏపిఎం సురేఖ అధ్యక్షతన ఈ నారీల శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏజీఎం, మేనేజర్ మాట్లాడుతూ ఈ నారీల వ్యవస్థ విధులు, బాధ్యతలు సంఘాల బలోపేతం చేయటంలో ఈ నారీలు పాత్ర కీలకమైనదని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సిబ్బంది కూడా పాత్ర వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు వెలుగు ప్రాజెక్ట్ కార్యక్రమాల పైన ఈనారీ పని తీరు చేయవలసిన పనులు, చేయకూడని పనులు, వర్క్ డన్ రిపోర్టు సమర్పించే విధానం గురించి షెడ్యూల్ ప్రకారం భాగస్వామ్య పద్ధతిలో కార్యక్రమం నిర్వహించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, గీతమ్మ, సీసీలు, యానిమేటర్లు, వివో లీడర్లు, సంఘ సభ్యులు, వెలుగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేస్తుంది

▸▸ మొదటి పేజీ తరువాయి

అండగా ఉండి, అభివృద్ధి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా కదిరి ప్రాంతం అత్యంత సుందరంగా తీర్చి దిద్దాలని పట్టుదలతో ముందుకు వెళ్తున్నా మని తెలిపారు. కదిరికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి, జిల్లాలోనే కదిరి నియోజకవర్గం ఒక మోడల్ గా నిలపా లన్న ఆలోచనలతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డీఎస్పీ శివ నారాయణస్వామి, ఉపరవాణా అధికారి కరుణాకర్ రెడ్డి, ఆర్టీవో శ్రీనివాసులు, ఎంవిఐ వరప్రసాద్, అసిస్టెంట్ ఎంవీఐ రాజేష్, బ్లూ మూన్ విద్యాసంస్థల అధినేత, జనసేన నాయకులు శివశంకర్, టిడిపి నాయకులు కృష్ణ మోహన్, శంకర తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

### పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తాండ గ్రామంలో అంగన్వాడి కార్యకర్తలు, మహిళలచే ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి బాల్య వివాహ నిర్మూలనపై గురువారం మహాలక్ష్మి ఆలయం వద్ద ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి బాల్య వివాహాలు చేసుకుంటే అనారోగ్యాలకు గురవుతారని, అలాగే పుట్టబిడ్డ అనారోగ్యంతో పుడుతుందని తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలు చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మీబాయి, అంగన్వాడి కార్యకర్తలు చంద్రకళ భాయి, భాలీ భాయి, దేవి భాయి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుద్దిళ్ళ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వెంకటేశులు గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు టిడిపి కార్యకర్త వెంకటేష్ ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సురేంద్రబాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని, ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని వెంకటేశులకు ఎమ్మెల్యే తెలిపారు. అధైర్య కాపాడుకునే దిశగా నేను మీకు అందరకు అండగా ఉంటానా ఎమ్మెల్యే భరోసా కల్పించారు.

## భార్యను హతమార్చిన భర్త అరెస్ట్

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని ముత్రాసి కాలనీలో 20వ తేదీ తెల్లవారు ఝామున జరిగిన కుళాయమ్మ హత్యకేసులో భర్త అలువా మారెన్నను గురువారం అరెస్ట్ చేసినట్లు అర్బన్ సీఐ జయానాయక్ తెలిపారు. అరెస్ట్ వివరాలను ఆయన మీడియాకు వెల్లడించారు. కుళాయమ్మ (45) పై భర్త అలువా మారెన్న అనుమానాలు పెంచుకున్నాడన్నారు. ఈ క్రమంలోనే ఆమె మెట్టినిల్లైన అనంతపురం నుండి భర్తతో గొడవపడి 18వ తేదీన కుమారుడితో కలిసి రాయదుర్గం లోని పుట్టినింటికి చేరింది. 20వ తేదీన భర్త మారెన్న రాగా పెద్దల సమక్షంలో కాపురం సర్దుబాటు చేసుకునే చర్చ జరిగింది. రాత్రి భోజనానంతరం భార్యాభర్తలు పక్కనే ఉన్న రేకుల షెడ్డులో నిద్రపోయారు. నిద్రపోయినట్టు నటించిన భర్త మారెన్న అదేకాలనీలోని యానాది ఆంజనేయులు ఇంటి నుండి తెచ్చుకున్న కొడవలితో అర్ధరాత్రి



కుళాయమ్మ తల, ముఖం పై నరికాడు. రక్తగాయాలతో కుప్పకూలిన కుళాయమ్మను కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో అనంతపురం ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించిందని ఆయన తెలిపారు. హత్యకేసుగా నమోదు చేసుకుని, గాలింపు చర్యలు చేపట్టగా 74 ఉడేగోళం వద్దనున్న మద్దానేశ్వర స్వామి ఆర్చ్ దగ్గర మారెన్నను ఆదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం ముద్దాయికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస? ప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.

## జూదస్థావరంపై రూరల్ పోలీసుల దాడులు

### - ఆరుగురు జూదరులు,రూ. 76,780, 6సెల్ ఫోన్లు, 4 బైకులు స్వాధీనం



తాడిపత్రి, మేజర్ న్యూస్: జూదం స్థావరం పై తాడిపత్రి రూరల్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. రూరల్ పరిధిలోని తలారి చెరువు గ్రామ శివారులో జూదం స్థావరంపై రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ప్రత్యేక బృందంతో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా తాడిపత్రి పట్టణం పాత కోటకు చెందిన దినకర్, సుంకులమ్మ పాలెం కు చెందిన లక్ష్మి రెడ్డి, అజయ్, శివాలయం వీధికి చెందిన సుందర్, పోరాట కాలనీకి చెందిన చంద్రశేఖర్, ఏ. కొండాపురం కు చెందిన రామకృష్ణ ఆరుగురు జూదారులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.76,780 నగదు, 6 సెల్ ఫోన్లు, 4 బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రజలు ఏ పార్టీలో ఉన్నా సహాయం చేయడం నా బాధ్యత

*(మొదటి పేజీ తరువాయి)*



ప్రచారాన్ని అడ్డుకున్న వైసీపీ రాముకి ఎమ్మెల్యే సురేంద్రబాబు రూ.50,000లు ఆర్థిక సహాయం అందించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి నిత్యం ప్రజలలో తిరుగుతూ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు కంబదూరు మండలం, గుద్దిళ్ళ గ్రామంలో గురువారం ఎమ్మెల్యే పర్యటించారు. వైసిపి కార్యకర్త రాము భార్య అనారోగ్యంతో మరణించిందని ఎమ్మెల్యే దృష్టికి టిడిపి కార్యకర్తలు తీసుకెళ్లగా, వైసీపీ కార్యకర్త ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి, ఇద్దరు కుమార్తెలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత చదువులకు అన్నీ తానై, ఆ కుటుంబానికి భరోసా కల్పించి వైసీపీ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలవడంతో ఆ గ్రామ ప్రజలు శభాష్ ఎమ్మెల్యే అంటూ ప్రశంశాల వరాలు కురిపించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయం చేయాలి తప్ప, ప్రజలపై కక్ష సాధింపు కాదని, ప్రజలు ఏ పార్టీలో ఉన్న సహాయం చేయడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమేనని, సమాజంలో ప్రజాప్రతినిధులకు ప్రజలే ముఖ్యమన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించడం, ప్రతి గ్రామం అభివృద్ధి చెయ్యడమే, నా ముఖ్య ఉద్దేశం అన్నారు. అనారోగ్యంతో ఇటీవల వైసిపి కార్యకర్త వడ్డే రాము భార్య మరణించడంతో, కుటుంబం నిశ్చయ స్థితిలో ఉందని, మానవత్వంతో వైసీపీ రాము కుటుంబానికి అండగా నిలబడి, ఆదుకోవడంతోపాటు, ఎమ్మెల్యే గా అండగా నిలబడడం నా కర్తవ్యం అని ఎమ్మెల్యే సురేందర్ బాబు భావోద్వేగానికి గురై పేర్కొన్నారు. అనంతరం వైసీపీ కార్యకర్త రాము మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రచారాన్ని అడ్డుకున్న, నాపై కక్ష సాధింపు చేయకుండా, మా కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం, నా పిల్లల చదువులకు భరోసా కలిగించి, నాకు అండగా నిలబడిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మోరేపల్లి చౌలం మల్లికార్జున, డాక్టర్ లింగారెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, జ్ఞాన భారతి కరస్పాండెంట్ రమేష్ బాబు, మాజీ కన్వీనర్ దండా వెంకటేశులు, ఆవుల తిప్పేస్వామి, సర్పంచులు గాజుల శ్రీరాములు, ములకనూరు వెంకటేష్, తిమ్మరాయుడు, చందు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## రేపు సాధారణ సర్వసభ్య సమావేశం

### కూడేరు ఎంపిడిఓ కుల్లాయి స్వామి



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం 24.వ తేదీ శనివారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనం నందు నిర్వహిస్తున్నట్లు విలేకరుల కు తెలిపారు.సమావేశమునకు సభ్యులు మరియు అధికారులు హాజరు కావాలని కూడేరు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమ మండల ప్రజా పరిషత్ అధ్యకుల ఆధ్వర్యంలో మండల పరిషత్ సమావేశ భవనము నందు నిర్వహించబడునని తెలిపారు. ఈ సమావేశమునకు అందరూ మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ సర్పంచులు, కో-ఆప్షన్ సభ్యులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పక హాజరు కావలసినదిగా తెలిపారు. సభ్యుల స్థానంలో వేరొకరు సమావేశమునకు హాజరుకారాదని తెలిపారు.

## అడిగిన అరగంటలో మసీదు కోసం బోరు బండి పంపిన ఎమ్మెల్యే

### ఎక్కడ కూడా చూస్తాం... చేస్తాం అనే నాయకులే .. అడగటం ఆలస్యం... స్పందించిన ఎమ్మెల్యే



కంబదూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కంబదూరు మండలం గుద్దిళ్ల గ్రామంలో మసీదు వద్ద నీటి కొరత ఉందని సాయం చేయమని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని అడిగిన అరగంటలోనే బోరు బండి పంపి బోరు వేయిస్తున్నారు. ఎక్కడైనా నాయకులను ఏదైనా అడిగితే చూస్తాం, చేస్తాం అనే వాళ్ళు తప్ప అడిగిన వెంటనే ఆలస్యం అనే మాటే లేకుండా అరగంటలోనే బోరు బండి పంపి బోరు వేయిస్తున్నారు. దీంతో ముస్లిం సోదరులే కాకుండా గ్రామస్థులు సైతం ఎమ్మెల్యే గారి నిబద్దత, ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే తాత్వానికి ఫిదా అవడమే కాకుండా ఆయన సేవలకు ఋణపడి ఉంటామని అంటున్నారు.

## పారిశుద్ధ్యం పనితీరు మెరుగు పరచడంపై శిక్షణ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో జిల్లా స్థాయి, గ్రామస్థాయిలో పారి శుద్ధ్య పనితీరు మెరుగుప రచడంపై డిప్యూటీ ఎంపీ డీవోలు, పంచాయతీ అభివృ ద్ధి అధికారుల శిక్షణా తరగతులు గురువారం ప్రారంభించారు. ఈ శిక్షణా తరగతుల కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి సౌజన్య, వివిధ మం డలాల నుండి పంచాయతీ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎంపీడీవోలు, డిపి ఆర్సి సిబ్బంది, ఎంపీడీవో విజయ భాస్కర్, డిప్యూటీ ఎంపీడీవో రమణ, పిడిఓలు పల్లవి, కృష్ణారావు, రాధాకృష్ణ, శివన్న, మురళి, ఎల్లప్ప, పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన డి.నాగేంద్ర



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా డి నాగేంద్ర గురువారం పదవి బాధ్యతలు చేపట్టాడు. ధర్మవరం ఆర్డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తూ పదోన్నతి పొంది బెలుగుప్ప ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రావడం జరిగిందని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన నాగేంద్రను టిడిపి జిల్లా నాయకులు మల్లికార్జున, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య, ఏవో కృష్ణ నాయక్, యుఓఆర్ డి గోపాల్, జూనియర్ అసిస్టెంట్ మురళి, పంచాయతీ కార్యదర్శులు మంజు, ఉమా శ్రీ, గీత, రంగా, మల్లికార్జున, సత్య సింహ, మల్లికార్జున, ఉమా శంకర్ తదితరులు స్వాగతం పలికారు. టిడిపి నాయకులు మల్లికార్జున సీనియర్ అసిస్టెంట్ ను శాల్వతో సన్మానించారు.

## ఈ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయండి



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రబి 2025-2026 సీజన్ కు గాను బొమ్మనహాల్ మండలంలో 8250 ఎకరాలలో రైతులు వివిధ పంటలను సాగు చేయడం జరిగింది. అందులో ఇప్పటివరకు 6210 ఎకరాల వరకు క్రాప్ కింగ్ పూర్తి చేయడం జరిగింది. ఫిబ్రవరి 20వ తేదీ చివరి తేదీ కాగా ఈక్రా బుకింగ్ ను వేగవంతం చేయాలని రాయదుర్గం ఏడిఏ శ్రీమతి ఎస్ పద్మజ గురువారం తెలియజేశారు. పంటలు సాగు చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని ఈ క్రాప్ బుకింగ్ ద్వారానే జొన్న మరియు వరి, పప్పుశనగ పంటలను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలపడం జరిగింది. ఈ క్రాప్ బుకింగ్ పూర్తయిన వెంటనే రైతులందరూ తప్పనిసరిగా వారు వేసిన పంటను ధ్రువీకరించి రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని కోరారు. ఈ కాప్ ద్వారా ఏ పంట అయితే నమోదు అయిందో ఆ పంట వివరాలను మరియు సాగు విస్తీర్ణం వివరాలు రైతుల యొక్క ఆధార్ కార్డుకు లింక్ అయిన మొబైల్ నెంబర్ కు ఎస?ంఎస్ ద్వారా ఆ సమాచారం అందుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఫార్మర్ ఐడి పొందని రైతులు రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఫార్మర్ ఐడి పొందితేనే భవిష్యత్తులో వివిధ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఈరోజు శ్రీధర్గట్ట మరియు లింగ దహళ్ రైతు సేవ కేంద్రాలని ఏడిఏ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఇందులో మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## దంపతులపై దాడి... పోలీసులకు ఫిర్యాదు



గుత్తి, మేజర్ న్యూస్ : తమ పొలం అమ్మలేదనే నెపంతో వికలాంగుడు అనే కనికరం లేకుండా పొలంలో పని చేసుకుంటున్న నాపై నా కుటుంబం పై మధుసూదన చార్యులు అనే వ్యక్తి వారి మనుషులతో దాడికి పాల్పడ్డారని రామతీర్థం రామతులసి అనే దంపతులు గురువారం పోలీసుల కు ఫిర్యాదు చేశారు. మండలంలోని జక్కలచేరువు గ్రామానికి చేరిన రామతీర్థం రామ తులసి తమ సంబందించిన భూమిని ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ సాగు భూమి సర్వే నెంబర్ 563 లోని 3ఎకరాల 50సెంట్లు భూమిలోని 1ఎకరా భూమిని గుత్తికి చెందిన కొందరికి విక్రయం చేశామన్నారు. తమ పొలం అమ్మినప్పటి నుండి గత కొద్ది రోజులుగా మధుసూదన ఆచార్యులు అనే వ్యక్తి సంబంధం లేని కారణాలతో మమ్మల్ని ఇబ్బందులు గురిచేస్తున్నారని బాధితులు వాపోయారు. మీకు సంబందించిన పొలం మాకే విక్రయించాలని లేదంటే నీ అంతూ చూస్తానని బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురుచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. గతంలో కూడా ఈ విషయం పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అయినప్పటికీ మధసూదన చార్యులు మాపై కక్షసాధింపు చర్యలు చేస్తున్నారని వారు తెలిపారు. మధుసూదన చార్యులు నుండి మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని మాకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించి వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## వేముల గంగన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుద్దిళ్ల గ్రామానికి చెందిన మాజీ సింగల్ విండో డైరెక్ట్ వేముల గంగన్న గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి వారి స్వగృహంలో గంగన్న కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ, నేను అన్ని విధాలుగా గంగన్న కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కలిగించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం తెలుగుదేశం పార్టీ అభివృద్ధికు అహర్నిశలు శ్రమిస్తున్న గంగన్న మరణించడం బాధాకర మని, పార్టీ కోసం, పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న గంగన్న మరణంతో నన్ను కలిచివేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం అంకితం భావంతో పనిచేసిన గంగన్న పేరును ఆర్వో వాటర్ ప్లాంట్ కు గంగన్న పేరును నామకరణం చేస్తామని ఎమ్మెల్యే సురేంద్రబాబు భరోసానిచ్చారు. కుటుంబానికి ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచించారు.

**CHANGE OF SURNAME**

I, PATAN AYESHA (OLD SURNAME)W/O. PATAN ALLABAKASH #1-364-6-3-A-2, Ediga street,Gandhinagar,kadiri, Andhra Pradesh, I Changed MY SURNAME TO KOCHUR SHAIK AYESHA, HENCEFORTH, I will be known as KOCHUR SHAIK AYESHA.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్.



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డ్రైనేజీల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశలోగా మున్సిపాలిటీ కీలక అడుగులు వేసింది. ఈ మేరకు మున్సిపాలిటీలోని మొదటి వార్డ్ దొడగట్ట గ్రామంలో సీసీ కాలువ నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ గౌతమీ సోమశేఖర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగునీటి సమస్యల కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పూర్తిగా నివారించాలని ఉద్దేశంతో నాణ్యమైన సీసీ కాలువలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ప్రతి రూపాయి ప్రజల సౌకర్యాలకు ఖర్చు చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు సహకరించి పనులు సజావుగా సాగేందుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి, మున్సిపాలిటీ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15లోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయండి

### అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

### వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఉపాధి హామీ పై రివ్యూ

### మస్టర్ ఆన్ లైన్ సమస్యను త్వరగా పరిష్కరించాలన్న ఎమ్మెల్యే

**రామగిరి మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 15వ తేదిలోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తాజాగా మంజూరైన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆమె సమీక్ష నిర్వహించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, ఎంపీడీఓలు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన సి.సి రోడ్లు, బి.టి రోడ్ల పనులు ఎంత వరకు వచ్చాయన్నది ఆరా తీశారు. మస్టర్స్ ఆన్ లైన్ సమస్య ఉందని.. దాని వలన కొంత జాప్యం జరుగుతోందని చెప్పగా.. వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కూలీలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఫిబ్రవరి 15నాటికి కేటాయించిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. రికార్డుల్లో ఎక్కడా తప్పిదాలకు అవకాశం ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉపాధిహామీ పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు. ఓ వైపు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ఇంకో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కూడా ముందుకు సాగుతున్నాయన్నారు.



## గుట్టు చప్పుడు కాకుండా మీటర్ల అందజేత



**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్**

విద్యుత్ శాఖ పరిధిలో రోజుకు ఒక కొత్త నకిలీ వ్యవహారం బయటికి వస్తుంది. నగరంలోని విద్యుత్ శాఖ పరిధిలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చోటు చేసుకున్న అధికారిక లెక్కల లో మాత్రం ఎలాంటి తప్పిదాలు లేవని ఎవరికి వారు క్లీన్ చీట్ అందించుకుంటూ చేతులు దులుపుకుంటున్న వైనంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. "నేటి దినపత్రిక సూర్య" విద్యుత్ శాఖకు సంబంధించి వరుస కథనాలను ప్రచురిస్తున్న ఇక్కడి అధికారులలో మాత్రం వారు చేస్తున్న అవినీతి అక్రమాలలో ఎలాంటి తప్పు లేదంటూ ఎవరిని వారు సమర్థించుకుంటూ కాలం గడిపేస్తున్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి నగరంలోని అశోక్ నగర్ ఇండోర్ స్టేడియం వెనుక వైపున నూతనంగా నిర్మిస్తున్న భవంతికి ఎలాంటి అనుమతులు లేకుండా ఏకంగా ట్రాన్స్ఫార్మర్ కూడా అందించకుండా పది మీటర్లను సంబంధిత ఉన్నతాధికారి అందించినట్లుగా ఆరోపణలు వెల్లు వెతుతున్నాయి. ప్రధానంగా నాలుగు అంతకంటే ఎక్కువ మీటర్లు కనెక్షన్ అందించాలంటే విద్యుత్ శాఖకు సంబంధించిన నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి అందుకు సంబంధించిన తగిన రుసుమును విద్యుత్ శాఖకు అందించాలని తప్పనిసరిగా నిబంధనలను పెట్టారు. కానీ కొందరు అధికారులు తమ ఇష్టానుసారమైన వ్యవహారంతో ఏకంగా ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా యదేచ్ఛగా కనెక్షన్లను అందిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇందులో భాగంగా నూతనంగా నిర్మించిన భవంతుకి ఏకంగా ఎనిమిది అంతకంటే అధికంగా మీటర్లను అందించారని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా వీటిని అందించారా అనే అనుమానం వ్యక్తం అవుతుంది. విద్యుత్ శాఖకు సంబంధించి తిలాపాపం తలా పిడికెడు అన్న తీరుగా వ్యవహారం కొనసాగుతోందని నగరంలో అనేక ప్రాంతాలలో ఏ ఈ స్థాయి నుంచి ఎవరికి వారు మామూళ్లను తీసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.

## నేడు జెసి నివాసంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

### నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానుల కు జేసీ పిలుపు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి నివాసం నందు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నేడు శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గురువారం ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.మంత్రి నారా లోకేష్ 43వ పుట్టినరోజు పురస్కరించుకొని ఎమ్మెల్యే జేసీ, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్టు తెలిపారు. కావున తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జెసి అభిమానులు పెద్ద ఎత్తు నేడు ఉదయం 9:30గం లకు జెసి నివాసం వద్దకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టినరోజు వేడుకలు అనంతరం విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


## ఈ నెల 26నుండి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

### ఎమ్మెల్యే చేతుల మీదుగా బ్రహ్మోత్సవాలు పోస్టర్లు విడుదల



గుత్తి, మేజర్ న్యూస్ : ఈ నెల 26నుండి శ్రీ బొలికొండ రంగ నాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానన్ను సందర్భంగా పోస్టర్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేతులు మీదుగా గురువారం విడుదల చేశారు. ఆలూరులోని గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గృహం వద్ద దేవాదాయశాఖ అధికారి శోభ అధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు ఈ సందర్భంగా ఈ నెల 26 నుండి ఫిబ్రవరి 3వరకు జరగబోయే శ్రీదేవి భూదేవి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే అయిన తనయుడు గుత్తి పామిడి ఇంచార్జీ గుమ్మ నూరు ఈశ్వర్ దేవాదాయశాఖ అధికారులు. గ్రామ పెద్దలు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ అలయ కమిటీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్, నాయకులు చిన్నారెడ్డి యాదవ్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే , టీడీపీ నాయకులు



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుద్దిళ్ల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బరపనీడి పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మోరేపల్లి చౌలం మల్లికార్జున, డాక్టర్ లింగారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, జ్ఞానభారతి విద్యా సంస్థల అధినేత రమేష్ బాబు, మాజీ కన్వీనర్ దండా వెంకటేశులు, ఆవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచులు గాజుల శ్రీరాములు, ములకనూరు వెంకటేష్, క్లస్టర్ తిమ్మరాయుడు, చందు, నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు.

## అధికార "బంధు" ద్రోహం!!

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి ఆస్తిని సొంతంగా రిజిస్ట్రేషన్ చేసుకుని అమ్మేసి అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల పొలం సర్వే నెంబర్ 307(1), 307(3) నందు మొత్తం భూమి 5.69న్నర ఎకరాలు ఉంది. వీరికి ముగ్గురు కుమారులు కాసన్న, కుల్లాయప్ప, ఇమామ్ సాబ్లు. ఉమ్మడి ఆస్తిని పై ముగ్గురు కుమారులు కొన్నేళ్ల కిందట 3.10 ఎకరాలు అమ్మేశారు. ఇది పోగా మిగిలిన భూమి 2.59న్నర ఎకరాలు ఉండాల్సి ఉంది ఉమ్మడిగా. అందులోనే ఓ 40 సెంట్లు కాలువ, రోడ్డుకు పోగా మిగిలేది 2.19న్నర ఎకరాలు. ఇందులోనే అసలు తిరకాసు. మిగిలిన ఆ ఎకరాల భూమిలో 1.54 ఎకరాలు రక్త బంధువులు, సొంత అన్నదమ్ముల ఉమ్మడి ఆస్తి అయితే వారికి తెలియకుండా తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన పేరు మీదే ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇక్కడి మరో ఆశ్చర్యకరమైన విశేష ఏమంటే ఆ ఉద్యోగి అందరి కళ్ళు కప్పి తన పేరు మీద అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆ భూమి నుండి ఓ 30 సెంట్లు రామ్ గోపాల్ అనే వ్యక్తికి అమ్మగా, కొనుగోలు చేసిన వ్యక్తి అన్ని తెలుసుకొని కూడా కొనుగోలు చేయడం మరో విశేషం. అయితే బాధిత రక్త బంధువులు వారికి జరిగిన మోసాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని పోవడమే కాకుండా కూటమి పెద్దలకు వివరించేందుకు సీఎం పేషి వైపుకు కూడా అడుగులు వేస్తూ ఉండడం విశేషం. అదే జరిగితే పాలక పెద్దలు స్పందిస్తే తప్పుడు పనిచేసిన అధికారి పీరాతో పాటు అన్ని తెలిసి రిజిస్ట్రేషన్ చేసుకున్న రామ్ గోపాల్కి కూడా శిక్ష తప్పదని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఇదే కాదు అప్పట్లో ఆ అక్రమ రిజిస్ట్రేషన్ ను ప్రోత్సహించిన సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులకు కూడా శిక్ష తప్పదని, కొసరు కోసం పోయి అక్రమంగా సంపాదించిన ఆస్తులు పైకే నేడు దర్యాప్తు, నిఘా సంస్థల అధికారులు నిశిత పరిశీలన చేస్తే అటు ప్రభుత్వానికి ఇటు బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన వారు అవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం కోసం ఎందాకైనా వెళ్తాము న్యాయబద్ధంగా తమకు రావాల్సిన ఉమ్మడి ఆస్తిని అధికారాన్ని అడ్డం పెట్టుకొని అమ్మేస్తే చూస్తూ ఊరు కోమని, ఇదివరకే జిల్లా స్థాయిలో అందరు అధికారులకు విన్నవించుకు న్నామని, అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి కూడా జరిగిన అన్యాయాన్ని, ఓ ప్రభుత్వ అధికారిగా పీరా తమకు చేసిన మోస్తాన్ని అందరికీ చాటింపు వేసి తెలియజేసి న్యాయం చేసే వరకు పోరాడుతామని బాధితులు ధీమా వ్యక్తం చేశారు.




అర్జీ రశీదు
PGRS-PR
(MLA's/MLC's/Ministers/MP's)
Ananthapur

| | | | |
|---|---|---|---|
| Grievance No | ATP20250702277 | అర్జీ నమోదు తేది | 02-07-2025 |
| అర్జీ విభాగము | Registration And Stamps-->Registration Services->Fraudulent/Illegal/Cancellation Of Regd Docts | | |
| పేరు | DUDEKULA THIMMARAJU | ఫోను | 9000847214 |
| జిల్లా | Ananthapur | మండలము | Ananthapuram Rural |
| సచివాలయము | THATICHERLA-(R), 11290226 | ప్రస్తుత నివాసం | 3/66, 3/66, RAJIVCOLONY1-(R), 11290219, Ananthapuram Rural, Ananthapur |
| పరిష్కరించు అధికారి | Dig, R&S, Ananthapur | | |
| గడువు | 30 Day(s) | పరిష్కరించు గడువు తేది | 01-08-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Anagani Satya Prasad, MLA, Minister | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోను చేసి Grievance No చెప్పగలరు.

పీజీఆర్ఎస్ లో బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఇలా



TOP Priority

Office of the Deputy Inspector General Of Registration & Stamps, Ananthapuramu

Memo No. PGRS/568/2025, Date: 28.07.2025.

Sub:- Public Services – Registration and Stamps Dept. - PGRS - Petition filed by Sri Dudekula Kullayappa and Sri Dudekula Thimmaraju, Thaticherla (V), Ananthapuramu Rural (M), Ananthapuramu (D) – Instructions Issued - Reg.

Ref:- 1. PGRS Application No.ATP20250702277 of Sri Dudekula Kullayappa and Sri Dudekula Thimmaraju, Thaticherla (V), Ananthapuramu Rural (M), Ananthapuramu (D), Dt: 02.07.2025 along with petition addressed to the Hon'ble Minister for Revenue, Stamps & Registration Dept.,

****

The immediate attention of the District Registrar, Ananthapuramu is invited to the subject and reference cited. A copy PGRS application is forwarded herewith with a requested to enquire into the contents of the application and submit factual information to the applicant and also to this office without any delay.

Encl: As above.

DEPUTY INSPECTOR GENERAL (R&S) ANANTHAPURAMU

To,
The District Registrar, Ananthapuramu.
Copy to Sri Dudekula Kullayappa and Sri Dudekula Thimmaraju, H.No:- 3-66, Rajivcolony, Ananthapuramu Rural & (D).

ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పై డీఐజీ నుండి జిల్లా రిజిస్ట్రేర్ కు మెమో

### పౌరులను గంజాయి మహమ్మారి నుంచి

# కాపాడుకుందాం

### కదిరి డీఎస్పీ

**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేష న్ సామాజిక స్పృహలో భాగంగా కదిరి పట్టణంలోని యోగి వేమన ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రధానో పాధ్యాయులు లియా ఖత్ అలీ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు, మండల విద్యాశాఖఅధికారులు చెన్నకృష్ణ, ఓబుల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్నికల్పించి, కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ గంజాయి ప్రభావం రాష్ట్రంలో రోజురోజుకు పెరగడమే కాక ఆనందంగా గడుపుతున్న కుటుంబాల్లో కల్లోలాలు సృష్టిస్తుంది ఎంతోమంది యువకుల జీవితాలలో చీకటి నింపుతోంది. కరోనా మహమ్మారి వారంరోజుల్లో మనిషిని చంపేస్తే గంజాయి మహమ్మారి చచ్చే దాకా నరకాన్ని చూపుతూ చంపేస్తుంది తన మన అనే విచక్షణ లేకుండా సహనాన్ని కోల్పోయి సంఘ విద్రోహులుగా యువతను మార్చేస్తుంది గతంలో చాటుగా సాగిన గంజాయి



ప్రయాణం నేడు రోడ్లమీద వీర విహారం చేస్తున్నది. పగలు ఎక్కువ కాలం ఉపాధ్యాయుల వద్ద పిల్లలు ఉంటారు కనుక విద్యార్థుల్లో ఇలాంటి మార్పు కనిపించిన వెంటనే తల్లితండ్రుల దృష్టిలో పెట్టడం వరకు పరిమితం కాకుండా వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం గంజాయి అలవాట్ల నుండి వారిని దూరంగా ఉంచి మంచి పౌరు లుగా మార్చాల్సిన బాధ్యత ఉపాధ్యా యులు తీసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సునీల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ మాలిక్, మదన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసులు,ఇర్ఫాన్ కౌసర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభ స్థల పరిశీలన

### సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ స్థలాన్ని గురువారం తెదేపా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పదివేల మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పొజిషన్ పత్రాలను అందచేస్తామన్నారు. స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, ఐదు మండలాల లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి గా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ భక్తర్ సాబ్ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కన్వీనర్ నాగరాజు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు అన్ని అనుబంధ కమిటీ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సూర్య నేటి దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**గుమ్మఘట్ట,మేజర్ న్యూస్;** సూర్య దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్?ను గుమ్మఘట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న, బేలోడు సంజీవ, ఏపిఓ సురేష్ బాబు, చేతుల మీదుగా బుధవారం 2026 జనవరి 22వ తేదీన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక దినపత్రిక నిజాన్ని నిర్భయంగా ప్రచురణ సంస్థ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిస్తూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు గా సూర్య నేటి దినపత్రిక దినపత్రిక ప్రతి రోజు పాఠకులకు అందుబాటులో ఉంటూ నూతన సంవత్సరానికి 2026 కు రూపొందించిన నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందిందని ప్రశంసించారు. ప్రజలలో అవగాహన కల్పించడంలో, సమాజహిత కార్యక్రమాలకు దోహదపడేలా క్యాలెండర్ ఉండటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బేలోడు సంజీవ, కెపి కుంట రాముడు, ఏపీఓ సురేష్ బాబు, రాజు, సిరిగేదొడ్డి బాలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి, యశోదర తదితరులు పాల్గొన్నారు

## ఈ -నారీ పై సిఆర్పి లకు శిక్షణ..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** మన డబ్బులు – మన లెక్కలు, జీవనోపాదులు తదితర అంశాలతో కూడిన విషయాలపై సిఆర్పి లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్డిఏ పిడి నర్సయ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని ఈశ్వరమ్మ మండల సమైక్య కార్యాలయం నందు రెండవ బ్యాచ్ ఈ నారీ ల శిక్షణలు జరిగాయి. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి నరసయ్య మాట్లాడుతూ సంస్థాగత నిర్మాణము అంటే ఏమిటి, ఈ – నారీ/ సిఆర్పి చేయవలసిన పనులు, చెయ్యకూడని పనులు, అనెక్జర్ టు వ్రాసే విధానం, మన డబ్బులు మనలెక్కలు 'ఖజానా' నా, శ్రీనిధి, గ్రామ సంఘానికి, సంఘానికి, సభ్యురాలికి అర్హత ఉన్న రుణం, అప్పు చెల్లింపు, యాప్ ద్వారా బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణం, సబ్సిడీ అమౌంట్ తెలియజేయడం, అప్పు చెల్లించు విధానం, బినామీ లేకుండా చూడడం, పీఎం అజయ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మీనారాయణ, సీసీలు సుధాకర్, చంద్ర, రామేశ్వరమ్మ, ఎంఎస్సీ హేమావతి, ఈ – నారీ లు హాజరయ్యారు.

## రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

### – తహసిల్దార్ రవి నాయక్



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యావసర సరుకులు అందించాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ల రవి నాయక్ సూచించారు.ప్రభుత్వ ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ రేషన్? డీలర్లు ప్రజలకు సక్రమంగా రేషన్? బియ్యం పంపిణీ చేయాలని నల్లచెరువు తహసీ ల్దార్ రవి నాయక్, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నల్లచెరువు తహ సీల్దారు కార్యాలయం లో మండలంలోని 27 మంది రేషన్? డీలర్లతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అందరికి రేషన్? బియ్యం పంపిణీ చేయాలన్నారు. తక్కువ తూకాలు ఇచ్చి పేదల కడుపు కొడితే నిబంధనల మేరకు తప్పనిసరిగా కేసులు నమోదు చేయడంతోపాటు డీలర్?షిప్? రద్దు చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమం లో డీలర్ల సంఘం అధ్యక్షులు రామ మోహన్ రెడ్డి డీలర్లు పాల్గొన్నారు.



## కనిసెట్టిపల్లి పరిసర ప్రాంతాల్లో డ్రోన్లతో పరిశీలన

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూర్ మండల కేంద్రం, కోడూరు, కనిసెట్టిపల్లి పరిసర ప్రాంతాల్లో ఎస్సై మునీర్ అహ్మద్ నేతృత్వంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఉద్దేశంతో ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ చేపట్టారు బహిరంగ ప్రదేశంలో అనుమానస్పద వ్యక్తులు సంచారం అక్రమ కార్యకలాపాలు ప్రజాభద్రతకు విఘాతం కలిగించేందుకు ఎవరైనా ప్రయత్నించిన అటువంటి పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ. ఈ డ్రోన్ ఆపరేషన్ చేపట్టారు. ఆ ప్రాంతాల లోని భౌగోళిక పరిస్థితులు, చెరువులు, వాగులు, తదితర బహిరంగ ప్రదేశాల్లో అనుమానస్పదంగా కనిపించే చర్యలను రికార్డు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి గల్లంతు..

## సమస్యలే స్థిరం ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లో ఏ గ్రామానికి వెళ్లిన రహదారి సమస్యలు,లేదంటే వైసీపీ నాయకుల ఆక్రమణలు, భూములు ఆన్లైన్ లో లేకుండా చేసిన ఘటనలు ప్రతి నిత్యం ప్రజల నుంచి అధికంగా వస్తున్న వినతులు ఎవరిని అడిగిన వైసీపీ ప్రభుత్వంలో పడ్డ ఇబ్బందులు, నాయకులు పెట్టిన కష్టాలే కన్పిస్తున్నాయి వాటిని ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉండి వారి వినతులు స్వీకరించి వాటికి సంబంధించిన అధికారులకు ఫోన్ చేయడం సమస్య చెప్పడం పరిష్కారం చూపాలని చెప్పడం అవి పరిష్కారం అయ్యాయా లేవా అంటూ తిరిగి ఆరా తీస్తున్నారు..ఇక అత్యధికంగా కళ్యాణదుర్గం ప్రాంతంలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.చిన్న ఉద్యోగానికి కూడా వందల మంది పోటీ పడుతున్నారు. వారికి కూడా ఈ ప్రాంతంలోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నారు..గ్రామాల్లో మౌళిక వసతులు లేవంటూ కొందరు వీధిలైట్లు లేవంటుంటే మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు కావాలంటూ, పారిశుధ్యం సరిగా లేదంటూ కొన్ని గ్రామాల వారు చెబుతూ వినతులు అందిస్తున్నారు ఇలాంటి వాటిపై ఎమ్మెల్యే సదరు అధికారులపై మండిపడుతూ ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేయాలని తెలియజేశారు.

### అక్రమ మట్టిని

# తరలిస్తున్న బకాసురులు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో కొంతమంది మట్టి బకాసురులు చెరువుల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలు జేబులు నింపుకుంటున్నారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ అక్రమదందాపై సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో చెరువుల మట్టి క్రమంగా కనుమరుగు వుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోని రెడ్డివారిపల్లి కుంట, పెద్దకుంట, బందరు చెట్లపల్లి కుంటలలోని మట్టి ఇటుక బట్టీలకు అనుకూలంగా ఉండటంతో అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని ఇప్పటికే ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమ మట్టి తరలింపు యథేచ్ఛగా కొనసాగుతోందని, దీనివల్ల చెరువుల అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అక్రమ మట్టి తరలింపు అడ్డుకోవాలని, చెరువులను కాపాడేలా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏళ్లకల ఈ రోడ్డు నిర్మాణం..దాన్ని పూర్తి చేశాం

**ఇచ్చిన మాట నెరవేర్చామన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**
**కె.జి.కుంట-పి.ఆర్.కొట్టాల-ఎగువపల్లి రోడ్డు నిర్మాణ పనుల్ని పరిశీలించిన సునీత**
**గత ఐదేళ్లలో ఈ రోడ్డును విస్మరించారన్న ఎమ్మెల్యే సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** రామగిరి మండలం కె.జి.కుంట – పి.ఆర్. కొట్టాల – ఎగువపల్లి రోడ్డు నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని.. దాని నిర్మాణం పూర్తి చేశామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. కొత్తగాదికుంట గ్రామం నుంచి వయా పి.ఆర్ కొట్టాల గ్రామం మీదుగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని ఎగువపల్లి గ్రామం వరకు 3కోట్ల నాబార్డ్-29 నిధులతో నిర్మించిన 6.4 కిలోమీటర్ల బీ.టీ రోడ్ ను మరియు కొత్తగాదికుంట – పి.ఆర్.కొట్టాల రోడ్డు నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మీదుగా పి.ఆర్ కొట్టాల – ఎగువపల్లి రోడ్డు వరకు 50లక్షల రూపాయల ఎస?ర?జీఎస్ నిధులతో నిర్మించిన 850మీటర్ల సిసి రోడ్లను ఆమె స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడి రోడ్డు పనుల గురించి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో అనంతపురం నుంచి పేరూరు, పావగడ వెళ్లే బస్సు సర్వీసులు కొత్తగాదికుంట, పి.ఆర్.కొట్టాల మీదుగా ఎగువపల్లికి వెళ్లి అక్కడి నుంచి పేరూరు, పావగడకు వెళ్లేవన్నారు. అయితే పి.ఆర్.కొట్టాల రోడ్డు సౌకర్యవంతంగా లేకపోవడంతో బస్సు సర్వీసులు ఈ మార్గంలో కాకుండా కొత్తగాదికుంట నుంచి డైరెక్ట్ గా ఎగువపల్లికి వెళ్లేవన్నారు. దీని వలన పిఆర్ కొట్టాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే గత టీడీపీ ప్రభుత్వంలోనే ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అప్పట్లో మట్టి రోడ్డు కూడా వేశామన్నారు. కానీ వైసీపీ నాయకులు అధికారంలోకి రాకముందు ఈ రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ గత ఐదేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం వలన గ్రామస్థులు ఇబ్బంది పడ్డారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం రాగానే గత ఏడాది జనవరి 31న ఈ రోడ్డు పనులకు భూమి పూజ చేశామన్నారు. ప్రస్తుతం ఈ పనులు పూర్తి అయ్యాయని.. ఏళ్ల కల ఇప్పుడు సాకారమయిందని ఆమె అన్నారు. పిఆర్ కొట్టాల ప్రజలకు ప్రయాణానికి ఇక ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆర్జెడి ఆకస్మిక తనిఖీ



**పెనుగొండ మేజర్ న్యూస్:** పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ జ్ఞానేశ్వర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల తగ్గుముఖం పట్టడం చూసి ఆందోళన వ్యక్తం చేశారు కాబట్టి ప్రతి ఒక్క అధ్యాపకుడు విద్యార్థులను అడ్మిషన్ చేయడంలో ప్రముఖ పాత్ర వహించాలన్నారు విద్యార్థులకు అసౌక ర్యాలను కలిగించకుండా సక్రమంగా బోధన చేయడం ద్వారా ఇది సాధ్యమైతుందన్నారు కావున ప్రతి ఒక్కరు కూడా కళాశాల అభివృద్ధికి పాటుపడాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జయప్పకు సూచించారు అదేవిధంగా కళాశాలలో వివిధ ల్యాబ్లను పరిశీలించి అనంతరం కియా లైబ్రరీ కూడా సందర్శించి ఇంత మౌలిక సదుపాయాలు ఉన్న టువంటి కళాశాల లలో విద్యార్థులు సంఖ్యను పెంచడం ద్వారా విద్యార్థుల అభివృద్ధికి పాటు పడాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరీష్ బాబు డాక్టర్ ప్రతాప్ యశోద రాణి హరిప్రసాద్ రామన్న తదితరులు పాల్గొన్నారు.

# 600 మంది విద్యార్థులకు విద్యా ఉపకరణ పరికరాల పంపిణీ..

**ఘనంగా మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు..**
**విద్య అభివృద్ధితోనే ప్రగతి సాధ్యం. మండల కన్వీనర్ కాలువ సన్నన్న,**





**గుమ్మగట్ట మేజర్ న్యూస్** మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కొన్నేళ్లుగా పనిచేస్తున్న గుమ్మగట్ట టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని 11 ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు విద్య ఉపకరణ పరికరాలను పంపిణీ చేశారు. గుమ్మగట్ట మండలం కలుగోడు గ్రామం నందుకాలువ సన్నన్న స్వగృహం నందు జన్మదిన వేడుకలు మండలంలోని కలుగోడు గ్రామంలో అత్యంత వైభవంగా కార్యకర్తలు నాయకులు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు విద్యాభివృద్ధితో ప్రగతి సాధ్యమన్న లక్ష్యంతో కాలువ సన్నన్న ఆధ్వర్యంలో 600 మందికి పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు తదితర విద్య ఉపకరణ పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో.. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబం అభివృద్ధే మా లక్ష్యం

**నార్పల మేజర్ న్యూస్** మండలం కుళ్లాయి స్వామి మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో రెండు వరోజు ఈ నారీ /సి ఆర్ పి లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘాలను బలోపేతం చేయడము బ్యాంకు రుణాలు స్త్రీనిధి ఉన్నతి రుణాలు మరియు జెండర్ జీవనోపాదులు ప్రతి కుటుంబానికి సుస్థిర జీవనోపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ నారీలు / సి ఆర్ పి లు గ్రామాలలో పనిచేయవలెను ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డి ఆర్ డి ఏ నుండి డిపిఎంయు స్పెషల్ ఆఫీసర్ భాను ప్రకాష్ అడ్మిన్ అసిస్టెంట్ ఏ పి యమ్ సిబ్బంది సీసీలు నాగప్ప నాగేష్ నారాయణస్వామి రత్నకుమారి మీరా కోటేశ్వరమ్మ మరియు ఈ నారీ సభ్యులు మండల సమైక్య అధ్యక్షురాలు మైత్రి రా మదేవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమాచార అధికారులకు వెబ్‌సైట్ మరింత ఉపయోగం.

**-సమాచార హక్కు వెబ్సైట్లు ప్రారంభించిన కలెక్టర్ శ్యాంప్రసాద్.**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన సమాచార హక్కు అవగాహన కమిటీ వ్యవస్థాపకులు హబీబ్ రహిమాన్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ చేతుల మీదుగా వెబ్సైట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఈ వెబ్సైటు ప్రారంభం కావడం అసోసియేషన్ సేవలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. ఈ వెబ్సైటు ప్రధానంగా ప్రజలకు, ఆర్.టి.ఐ కార్యకర్తలకు, ప్రజా సమాచార అధికారులకు మరింత ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 19 నుంచి 31వ తేదీ వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా తాడిపత్రి మండల పరిధిలోని చిన్న పొలమడ గ్రామంలో పశు వైద్యాధికారి డా. హరికృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 17 పశువులకు వ్యాధి నివారణ మందులు, రెండు పశువులకు గర్భకోశ నివారణ, 01 పశువు కు చూలు పరీక్ష, అలాగే 22 పెద్ద పశువులు, 15 చిన్న దూడలకు, 3,252 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు త్రాగించినట్లు తెలిపారు. అలాగే నేడు శుక్రవారం దిగువపల్లి గ్రామంలో ఈ ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు, గొర్రెల యజమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచినీటి పైప్ లైన్ పరిశీలించిన కౌన్సిలర్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని 21వ వార్డ్ జయ నగర్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు మంచినీటి పైప్లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ టి. హుస్సేన్ బాష గురువారం మున్సిపల్ ఏఈ తో కలిసి జరుగుతున్న పైప్లైన్ పనులను పరిశీలించారు.

## అండర్-12 బాలుర ధర్మవరం మండల జట్టుకు 10 మంది ఎంపిక

**మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డే బాలాజీ, కార్యదర్శి శివశంకర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అండర్ – 12 బాలుర ధర్మవరం మండల జట్టుకు ఆర్డీటీ ధర్మవరం క్రీడా కేంద్రం నుంచి పదిమంది క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందని ధర్మవరం మండల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్డే బాలాజీ, కార్యదర్శి శివశంకర్ తెలిపారు. అనంతరం వారు ఆటగాళ్ల ఎంపిక గురించి మాట్లాడుతూ మంచి పట్టుదలతో ఎంపిక కావడం జరిగిందన్నారు. ధర్మవరం నుండి గరిష్ట సంఖ్యలో ఆటగాళ్ళు ఉన్నత స్థాయికి ప్రాతినిధ్యం వహించాలని, ఆర్డీటి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఆర్డీటీ క్రీడలు, అట్టడుగు స్థాయి పిల్లల అభివృద్ధికి చాలా కృషి చేస్తుందని కూడా అన్నారు. ఎంపిక కాబడిన క్రీడాకారులలో బి బద్రీనాథ్, పి వేద వ్యాస్, జె గోవర్ధన్, ఎం మణికంఠ, ఎన్ సిద్దార్థ్, ఎం రాజా, పి లోహితాక్ష, సి ప్రజ్వల్, పి. విక్రమాదిత్య, జి అంజినేయులు గలరని తెలిపారు. అనంతరం వీరందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రిషి విద్యాలయానికి అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల, ప్రతిష్ఠాత్మక సర్టిఫికేషన్

**- పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రిషి విద్యాలయం పాఠశాలకు నాణ్యతా ప్రమాణాల పరంగా అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 9001:2015 (క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టం) ధృవీకరణ పత్రం లభించింది. కెవి క్యూఏ సర్టిఫికేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు నిర్వహించిన సమగ్ర తనిఖీల అనంతరం, కిండర్ గార్డెన్ నుంచి 7వ తరగతి వరకు అందిస్తున్న విద్యా సేవలు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు గుర్తించి ఈ ధృవీకరణను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, విలువల ఆధారిత బోధన అందించడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. సి ఏ ఓ రవీంద్ర ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ మా బృందం కృషికి నిదర్శనం అని తెలిపారు. ప్రిన్సి పల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ ఈ విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, సిబ్బం ది, తల్లిదండ్రులు, విద్యార్థులందరికీ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఏఓ రంగా రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమాణాలతో విద్యా సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి, రిషి బృందం హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో
# కదిలిన యంత్రాంగం

### పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా చెరువులన్నీ నింపడమే ప్రధాన ధ్యేయం: హరీష్ బాబు



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: సాగు నీటి దృష్ట్యా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నీటి విడుదలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, కనగానపల్లి, కూడేరు మండలాల్లోని మొత్తం 42 చెరువులకు నీరు అందించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగా చివరి చెరువుకు ముందుగా నీరు చేరేలా, మొదటి చెరువులకు అనంతరం విడుదల చేయాలన్న స్పష్టమైన సూచనలు చేశారు. పీఏబీఆర్ వద్ద నుంచి సుమారు 114 కిలోమీటర్ల మేర నీరు ప్రవహిస్తే తప్ప చివరి చెరువుకు చేరదన్న వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకొని, నీటి విడుదలను జాగ్రత్తగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. కాలువకు ఎక్కడా గండ్లు వేయకుండా హెచ్చరికలు జారీ చేయాలని, అలాగే నీటి చౌర్యం జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. పీఏబీఆర్ కుడికాలువ వెంట పోలీసుల ద్వారా గస్తీ నిర్వహించడంతో పాటు, కాలువ నిర్వహణను పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లోని చెరువులను ముందుగానే నింపడం ప్రథమ ధ్యేయంగా పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ అంశాలపై అనంతపురం జిల్లా కలెక్టర్, అనంతపురం జిల్లా ఎస్పీ, ఎస్?ఈ హెచ్చెల్సీ, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి గారు విస్తృతంగా చర్చించారు. నీటి వనరుల అందుబాటు, పంపిణీ విధానం, కాలువ నిర్వహణ, భద్రత వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి తక్షణ చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నీటిపారుదల అధికారులు పీఏబీఆర్ కుడికాలువ వెంట పరిశీలనలు చేపట్టి పీఏబీఆర్ డ్యాం వరకు క్షేత్రస్థాయిలో పర్యటన నిర్వహించారు. ఈ పరిశీలనలో ఎస్?ఈ హెచ్చెల్సీ సుధాకర్, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ రాధాకృష్ణ, ఏఈ శివ శంకర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా కళ్యాణ్ చక్రవర్తి



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ గా కళ్యాణ్ చక్రవర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు విడపనకల్లు మండలంలోని పెద్ద కొట్టాలపల్లి గ్రామంలో పీ హెచ్ సీ వైద్యాధికారిగా పనిచేస్తున్న ఆయన బదిలీపై గుంతకల్లుకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ గా వచ్చారు. విషయం తెలుసుకున్న కళ్యాణ్ చక్రవర్తి మిత్ర బృందం బసవరాజు, గణేష్, బద్రి, తిమ్మప్ప, లాలెప్ప, బద్రి తదితరులు వెళ్లి శాలువాలు కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి గురువారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రైతులకు ఉపయోగపడేలా ఆధునిక సాగు పద్ధతులు, రైతులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు కావాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు నేరుగా లాభం కలిగేలా అధికార యంత్రాంగం మరింత చురుగ్గా పనిచేయాలన్నారు. దీనికి స్పందిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి ఎం రవి రైతు సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతుల్లో నమ్మకం పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్లప్ప, ఎ ఒ శ్రావణ్ కుమార్ తదితర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

### దిగువ అచ్చంపల్లి శ్రీరామ ఆలయంలో ప్రత్యేక అలంకరణ పూజలు..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం దిగువ అచ్చంపల్లి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీరామ ఆలయంలో శ్రీరాముని జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు భజన కార్యక్రమాలు వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా శ్రీరాముల వారిని ఆలయ అర్చకులు ప్రత్యేక అలంకరణతో కనువిందు చేసేలా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను ఆలయానికి మోసుకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో దిగువ అచ్చంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌ను కలిసిన నాయిబ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ని రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ యం ఆదినారాయణ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఆయనకు ఫ్లవర్ బొకే అందించి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగమయ్య,వెంకటప్ప,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన
# పశువుల మేత



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలో గాజులపల్లి వద్ద మెయిన్ రోడ్డు దారిలో కలంబండ వద్ద గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. పశువుల మేత కోసం 14 ఎకరాలలో ఉలవలు, వేరుశనగ పంట, నాలుగు ఎకరాలలో గడ్డివాముని గుర్తు తెలియని వ్యక్తులు అగ్గి పెట్టి పెట్టడంతో కాలిపోయినట్లు రైతు శ్రీరాములు, కొలిమిరాలపల్లి వెంకటేశులు వాపోయారు. రైతులిద్దరీ గడ్డివాములు కలంబండపై వాములు వేశారు. పశువుల మేత ఇంటికి తరలించే లోపే ఈ విధంగా గడ్డివాములు అగ్నికి ఆహుతి అవుతాయని అనుకోలేదని రైతులు శ్రీరాములు, వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టపర్తి అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ టిడిపి లీడర్ గుర్రం కొండ తిరుపాలు రైతులను పరామర్శించి ఈ విషయంపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరపున మీకు తగిన న్యాయం చేసే విధంగా చూస్తామని తెలియజేశారు. ప్రభుత్వ అధికారులు వీరికి వెంటనే న్యాయం చేయాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రంగప్ప, గాజులపల్లి రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విషపు గుళికలు మింగి బాలిక ఆత్మహత్య



ఆగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఉల్లేకెర గ్రామంలో మాదిగ రంగస్వామి నాలుగవ కూతురు భూమిక (19) జీవితంపై విరక్తి చెంది విషపు గుళికలు మింగి బలవన్మరణానికి పాల్పడినట్లు ఏఎసఐవతీశ శ్రీరాములు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు భూమిక రెండు సంవత్సరాల నుండి టీబీ వ్యాధితో బాధపడుతుండేదని, 13 సంవత్సరాల వయసులో రుతుమతి అయిన తర్వాత కొన్ని ఏళ్లుగా ఋతుస్రావం కాకపోవడంతో టీబీ వ్యాధి తో పాటు నెలసరి బహిష్టు కాకుండా పోవడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో కంది చేను పంటకు కొట్టే పురుగుల మందు గుళికలను మింగి కర్ణాటకలోని తుంకూర్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. మృతురాలి భూమిక తండ్రి రంగస్వామి ఫిర్యాదు మేరకు ఆగళి పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతురాలి తండ్రి రంగస్వామి ఆకుకూరలు అమ్మి జీవనం సాగిస్తున్నాడు. నలుగురు కూతుర్లు సంతానం కాగా ఇద్దరికీ వివాహం చేసి అత్తారింటికి పంపగా మిగతా ఇద్దరూ ఇంట్లో ఉన్నారు.

## శివమాల స్వాములకు బండికిష్టప్ప విరాళం



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని టీచర్స్ కాలనీ, పార్కు సమీపంలో ఉన్న ఓంకారేశ్వర దేవస్థానంలో ఫిబ్రవరి 2న శివమాలాస్వాములు చేసుకునే అన్నసంతర్పణ కార్యక్రమానికి వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి కిష్టప్ప గురువారం తన నివాసంలో తన వంతుగా రూ.5,100 లు విరాళంగా ఇచ్చి, తన సేవాతత్పరతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివమాలాధారులు నియమనిష్టలతో మాలాధారణ ముగించి, శ్రీశైల మల్లయ్య కృపను పొందాలని ఆకాంక్షించారు. అన్నసంతర్పణకు విరాళం ఇచ్చిన బండి కిష్టప్పకు శివమాలాదీక్షాపరులు రవి, బాబు, ప్రహ్లాద,హరి, చిత్తయ్య, రామాంజిని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తలారి మల్లయ్య, అజయ్ టైలర్ రఘు? , బోయపాటి ప్రకాష్, గుండు మేస్త్రి మారెన్న, పాలయ్య, గొల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సహాయం ఒకరి ఆకలిని తీరుస్తుంది

### – దాతలు ముందుకు వచ్చి వృద్ధ మహిళను ఆదుకోవాలి



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మనం చేసే చిన్న సహాయం ఒకరి ఆకలిని తీర్చడమే కాకుండా, వారికి "మేమున్నాం" అనే ధైర్యాన్ని ఇస్తుంది. తోడు ఎవరు లేని ఆ బామ్మ కళ్లలో ఆనందం.. మనం ఇచ్చే చిన్న సహాయమే ఆమెకు కొండంత అండగా నిలుస్తోంది. ఒంటరితనం తో బాధ పడుతున్న ఒక వృద్ధురాలికి పరంధామ హెల్పింగ్ హ్యాండ్స్ తరపున నెలకు సరిపడా నిత్యావసర (బియ్యం,కందిపప్పు,పెసరపప్పు,గోధుమ పిండి,వంట నూనె, ఉప్పు, కారం, పసుపు చక్కెర, బెల్లం, పప్పులు, సబ్బులు, వేరుశనగ)సరుకులు, వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మానవత్వమే పరమావధిగా మా ప్రయాణం కొనసాగుతోంది. ఈ సేవా కార్యక్రమంలో నిమ్మకాయల పరంధామ, కందికుంట నవీన్, గణేష్, నగేష్, తుంకుంట బాలు, అజయ్, వివేక్, శివ పాల్గొన్నారు..సమాజంలో మార్పు కోసం, ఆకలి లేని సమాజం కోసం మా వంతు కృషి చేస్తూనే ఉంటామని దాతలు పేర్కొన్నారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆ వృద్ధ మహిళకు సహాయ సహకారాలు అందించాలని మనము సైతం ఆశిద్దాం.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గంగసానివారిపల్లి క్రాస్? వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమా దం విషాదాన్ని మిగిల్చింది. కొర్తికోటలో గోపాలమిత్రగా విధులు నిర్వహిస్తున్న నరసింహులు(43) ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే నరసింహులు మృతి చెందినట్లు బంధు వులు తెలిపారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.మృతుడు తలుపుల మండలం గుండువారిపల్లి గ్రామానికి చెందినవాడు. భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉండగా, కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారంగా ఉండే వారని బంధువులు వాపోయారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవా లని, తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని గ్రామ స్థులు, బంధువులు కోరుతున్నారు.

# ఆర్డిటిలో ఘనంగా ప్రారంభమైన ఆంధ్ర, విదర్భ రంజీ మ్యాచ్

**గంట మోగించి మ్యాచ్ ప్రారంభించిన ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్..**
**తొలి రోజు 267/7 పరుగులు చేసిన విదర్భ జట్టు..**





అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి అనంతపురం ఆర్డిటి క్రీడామైదానంలో గురువారం ఆంధ్ర వర్సెస్ విదర్భ జట్ల మధ్య రంజీ మ్యాచ్ ఘనంగా ప్రారంభమైంది. ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ గంట మోగించి మ్యాచ్ ప్రారంభించారు. తొలుత టాస్ గెలిచిన విదర్భ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభంలో ఆంధ్ర మొదటి డ్రింక్స్ బ్రేక్?లో 45 పరుగులకు నాలుగు వికెట్లు తీసుకుంది.వై.వి. రాథోడ్ – మిడిల్ ఆర్డర్ బ్యాటర్ పరిణతి చెందిన ఇన్నింగ్స్ ఆడి 170 బంతుల్లో 104 పరుగులతో అజేయంగా 176 బంతుల్లో 4ఇ12 పరుగులు చేశాడు. మొదటి రోజు ముగింపులో50 బంతుల్లో 4ఇ6 పరుగులతో 36 పరుగులు చేసిన డి.జి. నల్కండే మంచి మద్దతు ఇచ్చాడు. రోహిత్ వి. బింకర్ 93 బంతుల్లో 37 పరుగులు చేశాడు. బౌలర్, కె.ఎస్.ఎన్. రాజు కొత్త బంతితో అద్భుతంగా బౌలింగ్ చేసి 4 వికెట్లు పడగొట్టాడు. ఆంధ్ర స్టార్ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి 14 ఓవర్లలో 51 పరుగులు చేసి ఒక వికెట్ పడగొట్టాడు. కె.సాయి తేజ 1, సౌరభ్ కుమార్ 1 చొప్పున వికెట్లు పడగొట్టారు. పుట్టపర్తి ఎస్పీ సతీష్ కుమార్, మోం చో ఫెర్రర్ ఈ మ్యాచ్?ను వీక్షించారు. అనంతపురం క్రికెట్ గ్రౌండ్?లో మరో సారి రంజీ ట్రోఫీ మ్యాచ్?ను నిర్వహించడం ఆనందంగా ఉందని ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ అన్నారు.



# ఇలినాస్ విశ్వవిద్యాలయం ప్రతినిధులతో జెఎన్టియుఏ ఉపకులపతి సమావేశం..

**విద్యా సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన వీసీ ఆచార్య సుదర్శన్ రావు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో ఇలినాస్ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అమెరికాలో మేటి విశ్వవిద్యాలయాలలో ఒకటైన ఇలినాస్ విశ్వవిద్యాలయం జేఎన్టీయూఏ తో సమగ్రమైన, దీర్ఘ కాలిక విద్యా సంబంధిత బాగ స్వామ్యం కొరకు చర్చలు నిర్వహించారు. ఇలినాస్ విశ్వవిద్యాలయం ఉన్నాతాధికారులు ఆచార్య దేభాసిస్ దత్త, ఆచార్య శిఖాలకన్ పాల్ పాల్గొన్నారు. ఆచార్య ఎ. సురేష్ బాబు డైరెక్టర్ అడ్మిషన్స్, ఫారిన్ అండ్ అల్యూమిని మేటర్స్ తన స్వాగాతోన్యాపాసంతో జేఎన్టీయూఏ ప్రాశస్త్యం గురించి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలలో భాగస్వామ్యం ఆవశ్యకత గురించి విశదీకరించారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు మాట్లాడుతూ.. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులలో విశ్వవిద్యాలయాల మధ్య భాగస్వామ్యం, ప్రస్తుత ఇండస్ట్రి అవసరాలకు అనుగుణంగా మన సిలబస్ రూపకల్పన చేయాలనీ సూచించారు. ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దశా నిర్దేశం తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అబివృద్ది చెందుతున్నదని తెలిపారు.ఈ దిశగా ఇలినాస్ విశ్వవిద్యాలయం తో భాగస్వామ్యం మన విద్యార్థులకు, అధ్యాపకులకు ఎనలేని మేలు జరుగుతుందని అన్నారు. అత్యంత ముఖ్యమైన ఈ బాగా స్వామ్యం సంపూర్ణంగా రూపు దిద్దుకోనేలా కార్యాచరణ రచించవలసినదిగా జేఎన్టీయూఏ ఉన్నాతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. భవిష్యత్ సాంకేతికతలకు మన విద్యార్థులకు అందించేందుకు అందులో నైపుణ్యం పెంపొందించేందుకు గల ఆవశ్యకతను విశదీకరించారు. రాబోయే రోజులలో ఈ భాగస్వామ్యం సాకారం చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.



రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. భవిష్యత్ సాంకేతికతలను విద్యార్థులకు అందించడంలో జేఎన్టీయూఏ ముందంజ లో ఉందన్నారు. తదనుగుణంగా ఈ విద్యా సంవత్సరం నుండి నూతన కోర్సులు కుడా ప్రారంబించడం జరిగినది. 3 ం 1, 4 ం 1 ఇలా పలు డిగ్రీ ప్రోగ్రాములు ఇలినాస్ విశ్వవిద్యాలయ భాగస్వామ్యం తో రూపొందించుటకు సత్వర చర్యలు చేపడుతామని తెలిపారు. డి ఎ పి ఆచార్య ఎస్.వి. సత్యనారయణ మాట్లాడుతూ.. జేఎన్టీయూఏ విశిష్టతలు గురంచి సమగ్రమైన వివరణ సమర్పించారు. ఆచార్య దేభాసిస్ దత్తా తన ఉపన్యాసంలో ఈ రాష్ట్రంలో జేఎన్టీయూఏ విశిష్టత ఇక్కడున్న అధ్యాపక బృందం ఇన్ఫ్రా స్ట్రక్చర్ అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఉన్నాయని కొనియాడారు. ఇలినాస్ విశ్వవిద్యాలయం తప్పని సరిగా జేఎన్టీయూఏ తో కలిసి ఇండస్ట్రి ఫ్రెండ్లీ కోర్సులను రూప కల్పనా చేసి విద్యార్థుల ఉన్నతికి పాటు పడుతామన్నారు. ఆచార్య పి.ఆర్. భాను మూర్తి ఈ కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత
# రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఉండాలి

**జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మంజునాథ్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ అరికట్టి బాల్య వివాహ రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మొదటి స్థానంలో నిలపాలని శిశు సంక్షేమ శాఖ డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి మంజునాథ్ చంద్రకళ అన్నారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం గురువారం స్థానిక కస్తూరిబాయ్ పాఠశాల నందు ప్రారంభించారు. బాల్య వివాహాలు నరికట్టాలని వివాహ వైద్య వచ్చిన తర్వాతే వివాహం చేయాలని వన్ స్టెప్ సర్కిల్ సెంటర్ గురించి అందులో ఉన్న సర్వీసుల గురించి వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఆరో తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులకు గేమ్స్ పెయింటింగ్ మ్యూజికల్ చైర్స్ షిప్పింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు డిక్షనరీలు సర్టిఫికెట్లు అందిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి లక్ష్మన్న హాజరయ్యారు ఈ కార్యక్రమంలో సిడిఎస్ సూపర్వైజర్ ఈశ్వరమ్మ, కస్తూర్బాయ్ పాఠశాల ఎస? మంజుల, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి
# సమస్యను పరిష్కరించండి..

**- ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించిన మహిళలు.**

**మడకశిర, మేజర్ న్యూస్ :** ఎండాకాలం రాకముందే పట్టణంలో నీటి ఎద్దడి నెలకొంది. స్థానిక పట్టణ పరిధిలోని వడ్రపాలెం వార్డ్ కు చెందిన మహిళలు ఖాళీ బిందెలు, రాళ్లతో గురువారం మడకశిర హిందూపురం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు.. గత 20 రోజులుగా గ్రామంలో త్రాగు నీటి సమస్య పై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా అధికారులు స్పందించలేదన్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించి,తాగు నీటిని అందించాలని మహిళలు తెలిపారు. తాగునీటి సమస్యను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని మహిళలు తెలిపారు.పెద్దఎత్తున మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.




జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


## రహదారి భద్రత
# ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత..

**వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, క్రమశిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలి.**
**-ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్..**

**ర్యాలీలో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్, ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, డిటిసి వీర్రాజు, తదితరులు..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.** రహదారి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. గురువారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని మున్సిపల్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణుచరణ్, ట్రైనీ ఐపీఎస్ అశ్విన్ మనిదీప్, డిటిసి వీర్రాజు, ఆర్డీఓ కేశవనాయుడు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు క్రమశిక్షణను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు విశాఖపట్నం జిల్లాలో 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత 21 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 96 అవగాహన సదస్సులు నిర్వహించారన్నారు. రవాణా శాఖ అధికారులు జిల్లాలో 37 ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్ లను) గుర్తించి, వాటికి అవసరమైన మరమ్మతులు మరియు ఆడిటింగ్ పూర్తి చేశారన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిపై సుమారు 2000కు పైగా కేసులు నమోదయ్యాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 30 నుండి 35 వరకు ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేశారని, డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా కంటి పరీక్షలు మరియు రక్త పరీక్షలతో కూడిన హెల్త్ క్యాంపులను రవాణా శాఖ ఏర్పాటు చేసిందన్నారు. రహదారి భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ సురేష్ నాయుడు, డిఎస్పీ మహబూబ్ భాష, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, రవాణా శాఖ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షాలేము మినిస్ట్రీ ఫిలిప్పి నాలుగవ జ్ఞాపకార్థ కూడిక



**జ్ఞాపకార్థ సందర్భంగా దుప్పట్లు పంపిణీ**

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామం నందు షాలేము మినిస్ట్రీ ఆధ్వర్యంలో సువార్తమ్మ పిలిప్పీ లేట్ స్వగృహము వద్ద షాలేము ప్రేయర్ హాల్ నందు పిలిప్పి నాలుగవ జ్ఞాపకార్థ స్మరణ కార్యక్రమం మరియు ప్రత్యేక కూడిక దేవుని కృపలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని ప్రార్థనతో ప్రారంభించారు పరిశుద్ధ గ్రంథము నందలి నమ్మకము మంచితనము భక్తి జీవితము కలిగి సమాజంలో సన్మార్గంలో నడిచి అనేకులకు అవసరతలు ఉన్న వారికి సహకారము అందిస్తూ ఒకరికొకరు సహాయం చేసుకుంటూ దాతృతము కలిగి గొప్ప ఉద్దేశాన్ని మంచి ఆలోచనలు కలిగి జీవించాలని కర్ణాటక ప్రాంతశీ,బెంగళూరు పట్టణం ప్రసంగీకులు దైవజనులు డేవిడ్ మరియు జి ఆర్ సురేష్ ప్రసంగించారు అదేవిధంగా దేవుని దయలో పిలిప్పి ని, కుటుంబమును కాపాడిన విధమును బట్టి కుటుంబమంతా దేవునికి స్తుతులు చెల్లించారు మరియు కుటుంబమునకు పెద్దదిక్కైనా పిలిప్పి లేట్ ఎంతో మంచి మనసుతో జీవించాడని దేవుని కృపలో పెద్ద కుటుంబమును సంపాదించుకున్నాడని ఆత్మకు దేవుడు శాంతిని అనుగ్రహించాలని ఈ సందర్భంగా అనేకులకు అన్నదానము, ప్రేమ విందు దుప్పట్లు పంపిణీ చేయడం దేవుడు చూపిన మార్గము మా తండ్రి నేర్పిన మంచి బాటని కుటుంబీకులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రసంగికులుగా డేవిడ్ మరియు జి,ఆర్ సురేష్ మాట్లాడుతూ....క్రీ శే ఫిలిప్పీ గత నాలుగు సంవత్సరాలు క్రితం ప్రభువు నందు నిద్రించారు నీతిమంతులను జ్ఞాపక ము, చేసుకొనుట ఆశీర్వాదకరమని జీవితంలో మంచిపేరు తెచ్చుకోవాలని జీవితంలో మంచి సాక్ష్యం కలిగి జీవించాలని క్రీస్తు అడుగుజాడల్లో నడవాలని బోదించారు తదనంతరం వచ్చిన పాస్టర్లు కు మరియు అవసరతలో ఉన్నవారికి దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దైవజనులు డేవిడ్,సూరేష్,జయపాల్, యాకోబు, చందు కాదలూరు ఇస్సాకు, సమూయేలు,రాజు,రాము,ముక్కన్న, కృపానందం ఫిలిప్పీ లేట్ సువార్తమ్మ కుమారులు జయరాం,తిమోతి జాన్ పాల్,జాన్సన్, కూతుర్లు మరియమ్మ ,మేరీ జయమ్మ, ఉమక్క, జ్యోతి మరియు కుటుంబ సభ్యులు మారెన్న,ప్రకాష్, రాజన్న,మైలారి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి విద్యార్థి అన్ని పోటీలలో పాల్గొంటే మంచి నైపుణ్యం లభిస్తుంది

**- మండల వినియోగదారుల కార్యదర్శి చిన్న తంబి చిన్నప్ప**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని పోటీలలో పాల్గొంటే మంచి నైపుణ్యం లభిస్తుందని మండల వినియోగదారుల సంఘం కార్యదర్శి చిన్న తంబి చిన్నప్ప, జిల్లా వినియోగదారుల సమాచార సమాఖ్య వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కొత్తపేటలో గల బాలికల ఉన్నత పాఠశాల యందు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా డిజిటల్ న్యాయపాలన ద్వారా సత్వర సమర్థ పరిష్కారం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులలో ప్రథమలో యు తరిని, ద్వితీయ ఎం నాగప్రణిత, తృతీయ స్థానంలో వచ్చిన వారికి కూడా అందరికీ సర్టిఫికెట్లతో పాటు మెమొంటోలను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ వారోత్సవాలు డిసెంబర్ 18 నుండి జనవరి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు పాఠశాలలోని 390మంది విద్యార్థినీలు పాల్గొన్నారు.




అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, ఓలా ప్రభాకర్, బి నారాయణమ్మ, చిన్న తంబి చిన్నప్ప, పళ్లెం జనార్ధనలు పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల వినియోగదారుల సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శిగా తలారి వెంకటలక్ష్మి

**పరిటాల కుటుంబంకి అభినందనలు**

ధర్మవరం రూరల్ జనవరి 22 మేజర్ న్యూస్ శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా కమిటీలో ధర్మవరం నియోజకవర్గానికి సముచిత స్థానం దక్కింది. ధర్మవరం రూరల్ మండలం, పోతుకుంట గ్రామానికి చెందిన తలారి వెంకటలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో, ఆమె వెంకటాపురంలోని నివాసంలో ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ గారిని మరియు రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి:**

ఈ సందర్భంగా వెంకటలక్ష్మి ని పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజల సమస్యలపై పోరాడేందుకు అంకితభావంతో పనిచేయాలని ఆమెకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, సింగల్ విండో డైరెక్టర్ రవి, గ్రామ కమిటీ అధ్యక్షులు నారాయణస్వామి, పోతుకుంట రమేష్, ఐటిడిపీ రాము,పోతుకుంట హరి,వెంకటేష్, వాల్మీకి నరేష్,పోతలయ్య అశోక్ వాల్మీకి .అశోక్ తదితరులు పాల్గొన్నారు



## నేడు నారాలోకేష్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు



**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 8:00 గంటలకు ధర్మవరం పట్టణం దుర్గమ్మగుడి లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఉదయం 9 గంటలకు ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్ లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద పేదలకు ఉచిత అల్పాహార విందు ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను కార్యకర్తలు నాయకులు మధ్య ఘనంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అక్కడినుండి ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషెంట్లకు బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## చరిత్ర మరువని మహనీయుడు మన పరిటాల రవీంద్ర

**బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్**



**రామగిరి మేజర్ న్యూస్:** మరణం లేని మహారాజు చరిత్ర మరువని మహనీయుడు మన పరిటాల రవీంద్ర అని రామగిరి మండలం బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ పేర్కొన్నారు.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన మాజీ మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిటి పెన్నిధి ప్రజల కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా భావించిన మహోన్నత వ్యక్తి పరిటాల రవీంద్ర వర్ధంతి అని, బడుగు బలహీనుల కోసం పోరాటం చేసిన ప్రజా నాయకుడికి ఘనంగా నివాళులు అర్పిద్దాము అని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పరిటాల రవీంద్ర అంటే ఒక వ్యక్తి కాదు... ఒక ఉద్యమం ...ఒక శక్తి.. ఒక చరిత్ర అని, అలాంటి మహానేత వర్ధంతి సందర్భంగా మండలంలోని పరిటాల అభిమానులు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు అందరూ వచ్చి ఈ వేడుకలను విజయవంతం చేయాలని బిసి సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు చదువుతోపాటు పోటీల్లో రాణించాలి

**-మండల వినియోగదారుల కార్యదర్శి చిన్న తంబి చిన్నప్ప. హెడ్మాస్టర్ రాంప్రసాద్.**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని పోటీలలో పాల్గొంటే మంచి నైపుణ్యం లభిస్తుందని మండల వినియోగదారుల సంఘం కార్యదర్శి చిన్న తంబి చిన్నప్ప, జిల్లా వినియోగదారుల సమాచార సమాఖ్య వైస్ చైర్మన్ పోలా ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పట్టణంలోని కొత్తపేటలో గల బాలికల ఉన్నత పాఠశాల యందు జాతీయ వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా డిజిటల్ న్యాయపాలన ద్వారా సత్వర సమర్థ పరిష్కారం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులలో ప్రథమ స్థానం యు. తరుణశ్రీ ని, ద్వితీయ ఎం. నాగప్రణిత, తృతీయ స్థానంలో వచ్చిన వారికి కూడా అందరికీ సర్టిఫికెట్లతో పాటు మెమొంటోలను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ వారోత్సవాలు డిసెంబర్ 18 నుండి జనవరి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు పాఠశాలలోని 390 మంది విద్యార్థినీలు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్, పోలా ప్రభాకర్, బి నారాయణమ్మ, చిన్న తంబి చిన్నప్ప, పళ్లెం జనార్ధనలు పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మండల వినియోగదారుల సభ్యులు పాల్గొన్నారు.

## కంబదూరులో పట్టపగలే దొంగల బీభత్సం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సాయంత్రం 4 గంటల సమయంలో ఎరుకుల ఈరన్న అను వ్యక్తి దగ్గర నుండి గుర్తు తెలియని దొంగ అతని చేతి ఉంగరాన్ని లాక్కొని పరిగెత్తి వెళ్ళాడు. ఇదే విషయాన్ని ఎరుకుల ఈరన్న పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు ఇచ్చే ప్రయత్నం చేయగా, సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ విచారణ చేయకుండా ఉదయం కలవమని విరుచుకుపడ్డాడు. ఇదే విషయమై బాధ్యుడు సూర్య విలేకరిని సంప్రదించి ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు ఒకటిన్నర లక్ష వరకు నష్టం జరిగిందని తెలియజేశారు.



## బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన పెంపొందించుకోండి..

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలో బిటిపి (కే.జీ.బీ.వీ.) స్కూల్ నందు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలనకు వందరోజుల జాతీయ ప్రచార కార్యక్రమం ను విజయవ౦తంగా నిర్వహించడం జరిగింది. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ ను స్థాపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ వల్ల కలిగే నష్టాలు, బాలికల హక్కులు, అలాగే భవిష్యత్తులో తమ లక్ష్యాలను సాధించడానికి విద్య ప్రాము ఖ్యత గురించి విలువైన సలహాలు సూచనలు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఇర్ఫాన్ పిల్లలపై జరుగుతున్న దాడులు, పిల్లలకు సంబంధించిన హక్కులు, పిల్లలకు అందుబాటులో ఉన్న సేవల గురించి అవగాహన కల్పించారు. అలాగే "మహిళలకు అందుబాటులో ఉన్న సహాయ సేవలను వివరిస్తూ 181 మహిళా హెల్ప్‌లైన్ ను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే అంశంపై మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో



ఎం వెంకటేశ్వరి, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, బి సురేష్, సిహెచ్ కౌన్సిలర్, డి వసంత లక్ష్మి సోషల్ వర్కర్, ఎన్ నిర్మల, కేవెస్ వర్కర్ రాజ్యలక్ష్మి, పారామెడికల్ సఖి, సెంట్రల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజనమ్మ, పాల్గొన్నారు, ప్రిన్సిపల్ షబానా బేగం, స్టాఫ్ కేకే రత్నమ్మ, కళ్యాణి, రాధమ్మ విజయశాంతి, తిమ్మక్క, పద్మావతి, చైల్డ్ సిబ్బంది పాల్గొన్నారు. వారు సమన్వయం చేసుకొని కేసులను ఎలా పరిష్కరిస్తారు అనే విషయాలను తెలియజేశారు. అలాగే చైల్డ్ మ్యారేజ్ మరియు రన్ అవే కేసులను సమన్వయంతో ఎలా పరిష్కరించారో ఉదాహరణల ద్వారా వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి "నీకు ఇప్పుడున్న బాధరేపు నీ విజయం కారణం" అనే ప్రేరణాత్మక సందేశంతో పిల్లలకు చదువు ప్రాధాన్యత మరియు స్వయం నమ్మకం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంపై కేజీబీవీ ఎస్ ఓ ప్రిన్సిపల్ షబానా బేగం తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పిల్లల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయని పేర్కొన్నారు. చివరిగా ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు గేమ్స్ పెయింటింగ్ మ్యూజికల్ చైర్స్ ఎలక్యూషన్ వంటి ఆటల పోటీలు పోటీలు నిర్వహించి, అందులో గెలిచిన విద్యార్థులకు డిక్షనరీలు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## గురుస్వామి వెంకటేశులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : గురుస్వామిగా కళ్యాణదుర్గం ప్రాంతంలో సుపరిచితుడు, నిత్యం అయ్యప్ప స్వామి నామస్మరణ చేసే వ్యక్తి ఎన్నో వేల మందికి స్వామి మాల వేసి వారిని అయ్యప్ప కృపకు పాత్రులు చేసిన గొప్ప తత్వ జ్ఞానీ,పట్టణం లో అయ్యప్ప ఆలయ అభివృద్ధికి నిత్యం పాటుపడుతూ అందరిని ఆప్యాయంగా పలకరించే మృదుస్వభావి వెంకటేషులు అని అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ సీనియర్ నాయకులు ఘన నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని కళ్యాణదుర్గంలో మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలని వారికి భరోసా ఇచ్చారు.

## శ్రీమత్ రామాయణ పరీక్షలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి - విహెచ్పి అధ్యక్షులు రవి



కనేకల్లు, మేజర్ న్యూస్ : విద్యార్థులకు విద్యార్థి దశ నుండే మన సంస్కృతి సంప్రదాయాల మీద సనాతన ధర్మం మీద అవగాహన కలిగి ఉండాలని కనేకల్లు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు రవి అన్నారు. విశ్వహిందూ పరిషత్ కనేకల్ శాఖ ఆధ్వర్యంలో విద్యా వికాస సేవా సమితి వారి సహాయ సహకారాలతో అయోధ్య రామ మందిర స్థాపన దినమును ఆచరించుకుని గురువారం కనేకల్ మండల కేంద్రంలో గల ప్రైవేటు పాఠశాలల యందు శ్రీమత్ రామాయణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయోధ్య విద్యాలయ స్కూల్, లిటిల్ ఏంజిల్స్ స్కూల్, విద్య నికేతన్ హై స్కూల్, నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, అతావుల్లా ఇంగ్లీష్ మీడియం స్కూల్, విద్యా సంస్థలలో విద్యను అభ్యసించు విద్యార్థులు ఈ రామాయణ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సనాతన ధర్మం పట్ల మన సంప్రదాయాలను పిల్లలకు అలవాటు చేయాలి అన్నారు. ప్రతిరోజు మన సంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థుల తల్లిదండ్రులైతేనేమి గురువులైతేనేమి పిల్లలకు అలవాటు చేయాలన్నారు. చిన్న వయసు నుండే విద్యార్థులకు మన సంప్రదాయాలు మన ధర్మం అలవాటైతే భవిష్యత్తులో మన సనాతన ధర్మానికి అనుగుణంగా నడుచుకుంటారు అన్నారు. మన సాంప్రదాయాలు రామాయణం భారతం భగవద్గీత ఇలాంటి వాటిపై విద్యార్థులకు పరీక్షల నిర్వహించడం వలన విద్యార్థుల మేధో శక్తి పెంచి ఎన్నో తెలియని విషయాలను మనము వారికి తెలియజేయడం అవుతుందన్నారు.

## సూర్య కళ ఉపాధ్యాయురాలి సేవలు మరువరానివి

### మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల బొమ్మ హాల్ క్యాంప్ నందు విధులు నిర్వహించి ఈ మధ్యనే అనారోగ్య కారణాలతో పరమపదించిన సూర్య కళ యొక్క సేవలు మరువలేనివని బొమ్మనహాల్ మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జునలు పేర్కొన్నారు. సంక్రాంతి సెలవుల్లో భాగంగా తన సొంత గ్రామానికి వెళ్లినటువంటి సూర్య కళ అనారోగ్య కారణాలతో పరమపదించడం తెలిసిన విషయమే. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గురువారం సంతాప సభను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ చాలా చిన్న వయసులోనే ఉపాధ్యాయురాలు యొక్క వృత్తిలోకి వచ్చి విద్యార్థులకు నూతన విధానాలలో కళాత్మకంగా ఆచరణాత్మకంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో 2019 సంవత్సరం నుండి ఇదే పాఠశాలలో విధులు నిర్వహించి విద్యాభివృద్ధికి కృషి చేశారని అలాంటి యుక్త వయసు



ఉపాధ్యాయురాలు మరణించడం చాలా దురదృష్టకరమని మండల విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉపాధ్యాయురాలు వృత్తిలోకి వచ్చి తన వంతుగా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేశారని అటువంటి ఉపాధ్యాయురాలు దూరమవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు అంజనేయులు, రాఘవేంద్ర, ఏపీటీఎఫ్ యూనియన్ బాధ్యులు శరణప్ప, వన్నూరు స్వామి, ఎస్ టి యు యూనియన్ బాధ్యులు సూర్యుడు, వైఎస్?ర్టిపి యూనియన్ బాధ్యులు సురేష్, కుమార్ రెడ్డి, మండలంలోని సీనియర్ ఉపాధ్యాయులు సాయి లీల, రామలింగాదేవి, పద్మజ, వెంకటరాముడు పవన్, రమేష్, త్రినాధరావు, లక్ష్మణరావు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది మంజప్ప, అమరేష్, ఇస్మాయిల్, భాస్కర్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా స్థాయి ఆర్ట్స్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్స్

### ప్రథమ స్థానం సాధించిన జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థి వర్షిత

కంబదూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కేంద్రం నందు సమగ్ర శిక్ష విభాగము నుండి సమ్మిళిత విద్య అభివృద్ధి మరియు ప్రత్యేక అవసర పిల్లల్లో నైపుణ్యాలను అభివృద్ధి పరచడంలో భాగంగా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించడంలో భాగంగా గురువారం జెఎన్టియు నందు జరిగిన జిల్లా స్థాయి ఆర్ట్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్స్ లో భాగంగా జరిగినటువంటి కార్యక్రమంలో కంబదూరు మండలం జిల్లా ఉన్నత పాఠశాల నుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఐదు మంది విద్యార్థినీ, విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొనడం జరిగినది. అందులో పిల్లలు ఆర్ట్, గ్రూప్ డాన్స్ సోలో డాన్స్ నందు ప్రత్యేక ఉపాధ్యాయులచే మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు




సహకారంతో ప్రత్యేక శిక్షణ పొంది అత్యుత్తమ ప్రదర్శన చేయడం జరిగినది. అందుకుగాను సోలో డ్యాన్స్ నందు జిల్లా స్థాయిలో మొదటి స్థానం వర్షిత అను బుద్ధిమంతురాలు అవార్డు పొందడం జరిగింది అలాగే మిగిలిన పిల్లల అత్యుత్తమ ప్రదర్శనకు భాగస్వామ్యం సర్టిఫికెట్ పొందడం జరిగినది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలు జిల్లా స్థాయిలో ఏపీసి శైలజ మేడం మరియు హాజరైన అతిథులచే అత్యుత్తమ ప్రదర్శన గాను అలాగే మొదటి స్థానం వారి నుండి అవార్డు పొందడం సన్మానం పొందడం కంబదూరు మండలానికి గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్ అమ్మాయిని అభినందించడం జరిగినది. అలాగే పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అభినందించారు అలాగే అందుకు కృషి చేసిన ప్రత్యేక ఉపాధ్యాయులు చెన్నమలప్ప అరుణ దేవికృపలను అందరూ అభినందించారు.

## ఆర్టీసీ ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో యాజమాన్యం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జోనల్ కమిటీ పిలుపు మేరకు ఎన?యుఏ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు డిపో కార్యదర్శి ఎం నారాయణస్వామి, ప్రెసిడెంట్ సి. ఓబులేసు తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ఎన్ ఎం యు ఏ ప్రతినిధులు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. తొలి రోజు దీక్షల్లో సి బాలకృష్ణ, వి మల్లికార్జున, సి మధు, వి మధు బాబు, కె నాగన్న పాల్గొన్నారు. యాజమాన్యం ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే దశల వారి పోరాటాలకు సిద్ధమవుతామని కార్యదర్శి ఎం నారాయణస్వామి, ప్రెసిడెంట్ సి. ఓబులేసు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి వీరేష్ గౌడ్, కె రామకృష్ణ, సి శ్రీరాములు, కె సాంబశివ, గోవిందప్ప, జి వలి, అబ్దుల్లా, హెచ్ జి సురేష్ కుమార్, ఎం శ్రీనివాసులు, పి దస్తగిరి పాల్గొన్నారు.

## గోరంట్లలో కన్నుల పండువగా శ్రీరామచంద్రుని శోభాయాత్ర



గోరంట్ల, మేజర్ న్యూస్ : అయోధ్య రామ మందిరంలో శ్రీ అయోధ్య రాముని ప్రతిష్టించి రెండు సంవత్సరములు పూర్తయిన సందర్భంగా గురువారం గోరంట్ల పట్టణంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియన్ కమిటీ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని శ్రీ మరువ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రీరామచంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి అంగరంగ వైభవంగా శ్రీరామచంద్రుని చిత్రపటాన్ని రథంపై ఉంచి పూజలు నిర్వహిస్తూ శ్రీరామ చంద్రుని శోభాయాత్ర శోభాయమానంగా సాగింది. పట్టణంలోని కదిరి హిందూపురం రహదారి గుండా పెద్ద ఎత్తున భక్తులు హాజరై శ్రీరామచంద్రుడి జెండాలు చేత పట్టుకొని, మంగళ వాయిద్యాల, మహిళలు కోలాట, బాణాసంచా పేల్చుతూ నృత్యాలు చేస్తూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో భారీ ఊరేగింపుతో బస్టాండ్ కూడలి చేరుకున్నారు. శ్రీరామచంద్రుని శోభాయాత్రతో గోరంట్ల పట్టణ వీధులలో పండగ వాతావరణం నెలకొంది. చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు జివిఎం సురేష్, ఉపాధ్యక్షుడు శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున హిందూ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఎదుగుదలకు సమతుల్య ఆహారం - వ్యాయామం తప్పని సరి..

### విశ్రాంత సూపర్డెంట్ డాక్టర్ కేశవులు...



హిందూపురం రూరల్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా చిన్న పిల్లల వైద్యుల సమాఖ్య వారి 37 వ సంకల్ప్ సంపూర్ణ స్వాస్థ్య బడి పిల్లల జాతీయ ఆరోగ్య అవగాహనా కార్యక్రమం నానెప్ప నగర్ లో ఉన్న సౌత్ వెస్ట్రన్ రైల్వే వుమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు (రైల్వే స్టేషన్ పరిసరం లో )పాఠశాల హెడ్మాస్టర్ నరసింహమూర్తి,పాఠశాల ఉఫాధ్యాయినులు,రైల్వే హెల్త్ యూనిట్ సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో గురువారం నిర్వహించినట్లు సమాఖ్య అధ్యక్షులు కార్యక్రమం రాష్ట్ర కోఆర్డినేటర్ హిందూపురం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ ,చిన్న పిల్లల వైద్యులు ,డా .కె .కేశవులు ,స్థానిక సీనియర్ చిన్న పిల్లల వైద్యులు డా.ఎచ్.కె.రామచంద్ర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యానికి ఇంటిలో అమ్మ చేసిన ఆహారం మాత్రమే భుజించడం ఉత్తమమని తెలిపారు.ఆరోగ్యానికి హానికరమైన రంగు ,రుచి ,వాసన ఇచ్చే కెమికల్స్ వున్న ఆహారం,శీతల పానీయాలు , అధిక మోతాదులో షుగర్ కలిపివున్న పళ్ళ రసాలు(పండ్లు తినాలి )అధిక క్రొవ్వు ,ఉప్పు ,తీపి వున్న జంక్ ఆహారానికి దూరంగా ఉండాలని చెప్పారు.నిత్యం ఒకగంట వ్యాయామం చేయాలని,మొబైల్ ఫోన్ కు దూరంగా (రోజుకు 2గంటలు మించకుండా )ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపస్ అనంతపురం నగర అధ్యక్షుడుగా చిక్కీరప్ప ఎన్నిక



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం సంఘ కార్యాలయంలో అనంతపురం నగర ఆపస్ అధ్యక్షులుగా కృష్ణదేవరా నగరపాలక ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న వై. చిక్కిరప్ప ని నగర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఎన్నుకున్నారు. చిక్కీరప్ప మాట్లాడుతూ.. సంఘం యొక్క ఆశయాలు సిద్ధాంతాలు ఆకర్షితునై సంఘంలో చేరడమైనది. నగర అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల మీద శక్తి మేర పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర ప్రసాద్, రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు పి. శివప్రసాద్ నాయుడు, వై. రామన్న, హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శులు, పీజీ రమేష్, వరదరాజులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రాణానికి హాని ఉంది : సయ్యద్ షేక్షావలి

### తప్పుని తప్పు అని చూపిస్తే చంపుతాము నరుకుతామని బెదిరింపులు.



తహసిల్దార్ చేతుల మీదుగా ఎండాస్మెంట్ కాపీ అందుకున్న దృశ్యం.

**వైసిపి నాయకురాలు కుటుంబం అక్రమాలు కొత్తగా వెలుగులోకి వచ్చాయి...**

అనంతపురం, మేజర్ న్యూస్ : గుత్తి మండలం కరిడికొండ పంచాయతీ లో ఉండే సర్వే నంబర్ 117-2 లో వైఎస?ర్సిపి మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీపీ కె ఎస్ ఫైరోజ్ బేగం మరియు వారి కుటుంబ సభ్యులు సర్వే నంబర్ 117-2 లో విస్తీర్ణం 2 ఎకరాల భూమి అవార్డు నెంబర్ 1/2007 కరిడికొండ ప్రకారం ఈ 2 ఎకరాల భూమి 2007 సంవత్సరంలో నేషనల్ హైవే యాక్ట్ కింద ప్రభుత్వ వారు స్వాధీన పరుచుకొని ఎకరాకి 80 వేల రూపాయలు చొప్పున 2 ఎకరాలకు 1,60,000 కేఎస్. ఫైరోజు బేగం కి అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు రూపంలో డబ్బులు ఇచ్చి భూమిని ప్రభుత్వం వారు స్వాధీన పరుచుకున్నారు. కే ఎస్.ఫైరోజ్ బేగం మరియు ఆమె భర్త కేఎస్ ఉమర్ అప్పటి తాసిల్దార్ కి ముడుపులిచ్చి రెవెన్యూ రికార్డులో తన పేరు మీద 1.92 సెంటు లు నేషనల్ హైవే రోడ్డు భూమిని ఎక్కించుకొని ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్కడ డాబా, రెస్టారెంట్ ని ఏర్పాటు చేసుకుని చలామణి అవుతున్నారు. ఈ విషయంపై ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షేక్షావలి సీఎం ఆఫీస్ కి, జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయగా గుత్తి తాసిల్దార్ పుణ్యవతి ఈ విషయంపై విచారణ జరిపి నేను ఇచ్చిన ఫిర్యాదు నిజమే అని పరిశీలించి 117-2 లో ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వ మిగులు భూమి కింద మ్యుటేషన్ చేసి ఎండాస్మెంట్ కాపీని కూడా ఇచ్చారు. తొందర్లో ఆ భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకొని అప్పట్లో జరిగిన దొంగ రిజిస్ట్రేషన్ కూడా రద్దు పరుస్తామని హామీ ఇచ్చారు. సయ్యద్ షేక్షావలి మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడి ఫిర్యాదు పై వెంటనే చర్యలు తీసుకున్న తాసిల్దార్ కి కృతజ్ఞతలు తెలిపారు. దానితోపాటు కె ఎస్. ఫైరోజు బేగం మరి అతని భర్త కె.ఎస్ ఉమర్ మరియు వారి ఇద్దరి కుమారులు మరియు వారి అనుచరులతో నామీద దాడి చేస్తామని ప్రచారం చేస్తున్నారు.నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉంది నాకు నా కుటుంబానికి ఏం జరిగినా దానికి బాధ్యులు కేఎస్ ఉమర్ మరియు వారిద్దరు కుమారులు మరియు వారి అనుచర వర్గం మే అని తెలిపారు. తప్పును తప్పు అని చూపిస్తే చంపుతాము, నరుకుతాము అని బెదిరిస్తున్నారు. తొందర్లో ఈ విషయంపై భారత రాష్ట్రపతి కి, రాష్ట్ర గవర్నర్ కి, రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేస్తానని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షేక్షావలి తెలిపారు.

# అంబేద్కర్ నగర్‌లో కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో ఎంతోకాలంగా విద్యుత్ వైర్లు వేలాడుతూ ప్రమాదంగా ఉండేదని, రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని వార్డు సభ్యులు ఎం రామాంజనేయులు, పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎం వరప్రసాద్ తెలిపారు. ఆర్థిక మంత్రి కేశవ్ ఆదేశాల మేరకు రెండో రోజు గురువారం ఎస్సీ కాలనీలో సిబ్బంది విద్యుత్ స్తంభాల ఏర్పాటును కొనసాగించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు ఎం. రామాంజనేయులు, ఎం. వరప్రసాద్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా కాలనీలో విద్యుత్ స్తంభాలు సక్రమంగా లేకపోవడంతో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉండేవని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి కాలనీ పర్యటనలో భాగంగా విద్యుత్తు సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. స్పందించిన మంత్రి కేశవ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని విద్యుత్ అధికారులు ఏడి, డిఈ, ఏఈ లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. స్పందించిన అధికారులు గత రెండు రోజుల నుంచి ప్రతి రెండు స్తంభాల మధ్య అదనంగా మరో విద్యుత్ స్తంభం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. కాలనీలో ఐదు లైన్లలో దాదాపు 20 స్తంభాలు కొత్తగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యుత్ సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన రాష్ట్ర మంత్రి కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు, విద్యుత్ అధికారులకు అంబేద్కర్ కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా బూత్ కన్వీనర్ ఎస్ మల్లికార్జున, కో కన్వీనర్ చిన్న మాదుల రామకృష్ణ, నాయకులు ఎం ఓబులేసు, ఎం రవి వర్మ, తొండ్లం రమేష్, ఎం నాగరాజు, తిమ్మాపురం శ్రీనివాసులు, ఎం ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# ఆపస్ ఆధ్వర్యంలో కర్తవ్య బోద్ దివస్




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆపస్ కార్యాలయం లో కర్తవ్య బోద్ దివస్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి అధ్యక్షతన నిర్వహించారు. ఆపస్ రాష్ట్ర వార్షిక కార్యక్రమంలో భాగంగా స్వామి వివేకానంద జయంతి నుండి నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వరకు మధ్యకాలంలో ప్రతి పాఠశాలలో కూడా ప్రతి ఉపాధ్యాయుడు కర్తవ్య బోద్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించి దేశ నాయకుల యొక్క చరిత్ర, దేశం కోసం వారు చేసిన కృషిని విద్యార్థులకు వివరించి కనుమరుగవుతున్న నైతిక విలువలు పెద్దలపట్ల గౌరవం ఉపాధ్యాయుల గౌరవం దేశభక్తి పెంపొందించే విధంగా ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య వక్త ఆర?స?స్ విభాగ్ కార్యవాహ జగదీష్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద సుభాష్ చంద్రబోస్ ఫోటో చూస్తేనే దేశం కోసం వారు చేసిన సేవలు. దేశం పట్ల వారు చేసిన కార్యక్రమాలు ఇట్లే గుర్తుకు వస్తాయి. ప్రతి ఒకరు కూడా తమ కర్తవ్యం కచ్చితంగా పాటిస్తే దేశం అభివృద్ధి చెందుతుంది కుటుంబ వ్యవస్థ బాగుంటుందని తెలిపారు. కుటుంబ వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత, నైతిక విలువలు, పెద్దలపట్ల గౌరవం అంశాలు కలిసే విధంగా పాఠశాలలో బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్,జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి, నగర పర్యావరణ కార్యవ నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, శివ ప్రసాద్ నాయుడు, వై రామన్న, జిల్లా కార్యదర్శులు పీజీ రమేష్, దాసరి వరదరాజులు, గంగాధర్,మలోబన్న, తదితరులు పాల్గొన్నారు.

## అడవి బ్రాహ్మణ పల్లి తండా

# దాహార్తి తీర్చాలి

### - ఎంపీడీవోకు వినతి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అదవి బ్రాహ్మణపల్లి తండాలో గత కొద్దిరోజులుగా త్రాగునీటి సరఫరా చాలినంత లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతు న్నారని తండా వాసులు దాహార్తి తీర్చడానికి సత్వరమే చర్యలు చేపట్టాలంటూ గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో శకుంతలకు వినతి పత్రం అందజేసినట్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జ్ మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 3000 వరకు గిరిజనులు నివసిస్తున్నారని, గత కొద్ది కాలంగా ఏర్పడ్డ నీటి కొరత వలన త్రాగునీటి సమస్య నెలకొంది అన్నారు, సత్యసాయి రక్షిత మంచినీటి పథకం ద్వారా, స్థానిక రక్షిత మంచినీటి పథకాల ద్వారా సరఫరా అయ్యే నీరు చాలకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత్యంతరం లేని స్థితిలో ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు, వేసవి ఆరంభానికి మునుపే గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నెలకొనడంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నార్నారు. ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన ఆదేశాల మేరకు



గ్రామస్తులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తండావాసులు నీటి అవసరాలు తీర్చడానికి గతంలో మూడు బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో సమృద్ధిగా నీరు లభిస్తోందని వాటికి మోటార్లు ఏర్పాటు చేసి ట్యాంకు తరలించిన నీటి సమస్య తీరుతుందని అన్నారు, అలాగే తండావాసులు నీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి తండా సమీపంలో యోగివేమన రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోకు కోరారు. ప్రజల అవసరాలు తీరేలా,రావు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి స్థానిక ప్రజల సూచనల మేరకు ప్రతిపాదన రూపొందించి అధికారులకు నివేదిక అందిస్తామని ఈ సందర్భంగా ఎంపీడీవో శకుంతల హామీ ఇచ్చారు.

## యాదవ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేద్దాం

### - నరసింహా యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని యాదవ సామాజిక వర్గం ఎదు ర్కొంటున్నసమస్యలు, భవిష్యత్ ప్రణాళికల నిమిత్తం 25న ధర్మవరంలో నిర్వహించే యాదవ ఆత్మీయ సమావేశానికి యాదవ సామాజికవర్గం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చినగాని నరసింహయాదవ్ తెలిపారు. 25న నిర్వహించే యాదవ ఆత్మీయ సమావేశానికి ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. ఈ ఆత్మీయ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా గల యాదవ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలు, ఐక్యత, సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో యాదవులకు ప్రాధాన్యత కల్పించడానికి తీసుకోవాల్సిన భవిష్యత్ ప్రణాళికల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సత్యసాయి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమాపతి యాదవ్, తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## 26న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

# శాంతిసద్భావన రథయాత్ర..

### సేవాగడ్, ఏఐబిఎస్ఎస్ నాయకులు పిలుపు

**అనంతపురం సిటీ, మేజర్ న్యూస్:** సేవాగడ్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నెల 26వ తేదిన నగరంలో నిర్వహిస్తున్న మాతా జగదాంబ, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్రను బంజారాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, టిటిడి బోర్డ్ మాజీ సభ్యులు సి.అశ్వర్థ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఏఐబిఎసఎవతీతీచస్ ఆధ్వర్యంలో శాంతి సద్భావన రథయాత్ర గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సేవాగడ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి అశ్వర్థ్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఫిబ్రవరి 13, 14, 15 తేదీల్లో సేవాగడ్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని దేశంలోని బంజారాలకు ఆహ్వానం పలుకుతూ సేవాలాల్ శాంతి సద్భావన రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 ఏళ్ల క్రిందట జిల్లాలో సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన రథయాత్ర ప్రారంభించామని తెలిపారు. వచ్చే ఏదాది రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతి సద్భావన రథయాత్ర నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. 26న అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి 3 గంటలకు శాంతి సద్భావన రథయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. రథయాత్రకు చేతన్ గి రీజీ మహారాజ్, సేవాగడ్ ధర్మాధికారి మాన్యశ్రీ శ్రీ మహారాజ్, సేవాగడ్ ట్రస్ట్ అధ్యక్షులు కొర్రా జగన్నాధరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్ లు హాజరవుతున్నారని తెలిపారు. ఏఐబిఎసఎవతీతీచస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ప్రతి ఏటా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మహారాష్ట్రలో పొరగడ్ వెలిసిన నేపథ్యంలో కోట్లాది రూపాయలు కేటాయించి ఖర్చు చేసి అభివృద్ధికి ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తెలంగాణా ప్రభుత్వం కూడా రూ.2 కోట్లు నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి ప్రోత్సహిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్లో మాత్రం రూ.50 లక్షలు మాత్రమే కేటాయిస్తున్నారని, అందులోనూ రూ.20 లక్షలు మాత్రమే గత సంవత్సరం ఇచ్చారని తెలిపారు. ఏ ప్రభుత్వం ఉన్నా నిర్లక్ష్యం జరుగుతోందన్నారు. ఇప్పటికైనా సేవాగడ్ అభివృద్ధికి నిధులు పెంచాలని జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడానికి సహకారం



అందించాలన్నారు. దేశవ్యాప్తంగా 16 కోట్ల మంది బంజారాల జాతి ప్రజలు ఉన్నారని, అందరి ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ ను పూజిస్తారని తెలిపారు. సేవాలాల్ జయంతిని జాతీయ పండుగా పరిగణించి అధికారికంగా ఉత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవాగడ్ లో నిర్వహించే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరై బంజారాలను ప్రోత్సహించాలని కోరారు. ఏఐబిఎసఎవతీతీచస్ జిల్లా అధ్యక్షులు ఎస్.బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా ఏఐబిఎసఎవతీతీచస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శాంతి సద్భావన రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుంచి 3 గంటలకు రథయాత్ర ప్రారంభమై టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, విద్యుత్ నగర్ మీదుగా ఆదర్శనగర్ మారెమ్మ దేవాలయానికి వెళ్లి అక్కడి నుంచి నాయక్ నగర్లో మారెమ్మతల్లి దేవాలయం వద్ద ముగుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బంజారాలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సేవాగడ్ ట్రస్టీ ఠాగూర్ నాయక్ మాట్లాడుతూ ఏఐబిఎసఎవతీతీచస్ వ్యవస్థాపకుడు రంజిత్ నాయక్ ప్రారంభించిన శాంతిసద్భావన యాత్ర భవిష్యత్ తరాలు కొనసాగించేందుకు కృషి జరుగుతుండటం ఆదర్శనీయం అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సేవాగ ఇంటర్మీడియట్ వరకు విద్యాలయాలు ఉన్నాయని, అక్కడే పాలిటెక్నిక్ కళాశాల నిర్మించి బంజారాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాగడ్ ట్రస్ట్ కోశాధికారి బాలా నాయక్, ట్రస్టీ రంగా నాయక్, ఏఐబిఎసఎవతీతీచస్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీరాములు నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బి.గోపాల్ నాయక్, రాష్ట్ర యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ బి.శ్రీనివాస్ నాయక్, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు ఎస్.ఆంజనేయులు నాయక్, కార్యదర్శి ప్రసాద్ నాయక్, జిల్లా నాయకులు ఎలిసి రామ్లా నాయక్, శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మడకశిరలో ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### గుడిబండ ప్రజల తరుపున యువనేత నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**గుడిబండ మేజర్ న్యూస్:** మడకశిర నియోజకవర్గం లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి యువనేత నారా లోకేష్ జన్మదిన సందర్భంగా నేడు పేదలకు ఇల్లు పట్టాలను పంపిణీ కార్యక్రమం ,మడకశిర శాసనసభ్యులు టిటిడి మెంబర్ బోర్డ్ ఎం ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ఆదేశాలు మేరకు వీరి చేతులు మీదుగా ఇల్లు లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ కార్యక్రమం మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో జరుగు కార్యక్రమానికి గుడిబండ మండలం సింగల్ విండో అధ్యక్షులు మండల కన్వీనర్లు, మండల ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జిజ్, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం కార్యకర్తలు నాయకులు ,అనుబంధ కమిటీ సభ్యులు ఇల్లు లబ్ధిదారులు,రైతులు, మహిళా సంఘాలు ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## జెసి కుటుంబ వీరాభిమాని దాసరి కిరణ్ ను పరామర్శించిన శ్రీ వాల్మీకి సేవాదళ్ నాయకులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** జేసీ కుటుంబ వీరాభిమాని దాసరి కిరణ్ గత కొద్దిరోజులుగా కాలికి ఫ్యాక్చర్ అవడంతో శస్త్ర చికిత్స అనంతరం పట్టణంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య ఎస్సీ రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని దాసరి కిరణ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాలాయపల్లి ఆది, పుష్ప నారాయణ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలకంఠారెడ్డి, ఉపాధ్యక్షులు గంగరాజు, ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా

# ఇందుకూరి సురేంద్రరెడ్డి

**అమడగూరు, మేజర్ న్యూస్:** భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా ఇందుకూరి సురేంద్ర రెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది.ఈ సందర్భంగా ఆయనను నియమిం చిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమారస్వామి,జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, జాతీయ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి సన్నప్ప రెడ్డి, దయాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కిసాన్ మోర్చా చింత శరత్ కుమార్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రకాష్ నాయుడు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసులు, బిజెపి అమడగూరు మండల అధ్యక్షులు కసెట్టి వేమ నారాయణ బిజెపి మండల నాయకులు ఐ రాము బీజేపీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి పాటు పార్టీ జిల్లా,రాష్ట్ర నాయకత్వానికి ఇందుకూరి సురేంద్రరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.1997లో ఏబీవీపీ



విద్యార్థి విభాగంలో చేరి విద్యార్థి సమస్యలపై నిరంతర పోరాటం చేసినట్లు, అనంతరం బిఎసచవతీతీచఫ్? లో తొమ్మిది సంవత్స రాల పాటు సేవలందించి స్వచ్ఛంద పదవీ విరమణ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. గత 16 సంవత్సరాలు గా భారతీయ జనతా పార్టీ సభ్యుడిగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నానని తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని తగ్గట్టుగా ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, అలాగే రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రైతు సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ పటిష్టతకు మరింత బలంగా పనిచేస్తూ పార్టీ రుణాన్ని తీర్చుకుంటానని తెలిపారు.

## జయం శివ ఇంట్లో తేనీటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా సహకరించి తమ భవనాన్ని తొలగించుకుని అభివృద్ధిలో భాగమైనందుకు జయం శివ ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిని సత్కరించి జ్ఞాపిక అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ నాయకులు.వారి కోరిక మేరకు తేనీటి విందు స్వీకరించారు. అనంతరం జయం శివ ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, భగవత్ గీతను అందజేశారు.



## కడప జోన్‌లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**కదిరి, మేజర్ న్యూస్ :** కడప రీజియన్ లో జిల్లా ప్రజా రవాణా అధికారి యొక్క మొండి వైఖరికి నిరసనగా కడప జిల్లా లో 69 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. కానీ కడప జిల్లాలో అధికారుల వైఖరిలో మార్పు రాలేదు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా అధికారులు ప్రవర్తిస్తున్నారు. కడప, తిరుపతి జిల్లా అధికారుల వైఖరికి నిరసనగా జోనల్ కమిటి పిలుపు మేరకు బుధవారం కదిరి డిపో నందు బస్టాండ్ ఆవరణములో నిరాహార దీక్షలను రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వి.రమణ, హరి మోహన్ లు ప్రారంభించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే..సమ్మెకైన వెనకాడమని నాయకులు హెచ్చరించారు. నిరాహార దీక్షలలో అజీజ్, లక్ష్మీనారాయణ, అల్లా బకష్, ఆచారి, రామయ్య, గంగిరెడ్డి, ఉదయ్ భాస్కర్, నరసింహులు, చలమయ్య దీక్షలో కూర్చున్నారు. వీరికి మద్దతుగా అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి బైరెశెట్టి, సభ్యులు సురేంద్ర, శ్రీనివాసులు, గోపాల్ నాయక్, జీవ్లానాయక్, సాయి నాథ్, సుధాకర్, మల్లికార్జున, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు కాయల నల్లప్పను పరామర్శించిన దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కాయల అనిల్ యాదవ్ తండ్రి పెద్దమట్లగొంధి గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకుడు కాయల నల్లప్ప అనారోగ్యంతో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు పరామర్శించడం జరిగింది.ఆయనకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించడం జరిగింది. టీడీపీ సీనియర్ నాయకుడు దాసరి గంగాధర్,టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి పరశు రామ్,జిల్లా టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరశురామ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బెస్త నారాయణ స్వామి, బుక్కరాయసముద్రం మాజీ ఎంపీటీసీ మల్లికార్జున,యానిట్ ఇంచార్జ్ దండు ప్రకాష్, రంగస్వామి,బోయ సుధాకర్,చింతమేకలపల్లి రామదాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** నేషనల్ మజ్దూర్ యూనియన్, జోనల్ కమిటీ పిలుపు మేరకు జనవరి 22. న జోనల్ వ్యాప్త సమస్యల పై పుట్టపర్తి డిపో ముందు రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, శ్రీరామ్ నాయక్ , శ్రీ షబ్బీర్ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించి దీక్షలో వారికి సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలలో సంఘీభావంగా రీజినల్ ఉపాధ్యక్షులు బాబ్జాన్ , డిపో ముఖ్య సలహాదారుడు అప్పి రెడ్డి, డిపో అధ్యక్షులు శివ శంకర్ డిపో కార్యదర్శి గంగులయ్య డిపో ట్రెజరర్ శివారెడ్డి రీజినల్ ఉపాధ్యక్షురాలు మహిళా నాయకురాలు తిరుపతమ్మ పాల్గొని మద్దతు తెలియజేస్తూ కడప జోనల్ వ్యాప్తంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ముఖ్యంగా కడప జోనల్ అన్ని డిపోలలో 1/2019 సర్కులర్ ను అమలు చేయాలని, డ్రైవర్ కండక్టర్ మెకానికులకు ప్రమోషన్స్ ఇవ్వాలని, అన్ని కేటగిరిలో ఖాళీలను భర్తీ చేయాలని, మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్లుచేశారు. ఈ నిరాహార దీక్షల్లో కండక్టర్లు తిరుపతమ్మ ,విజయలక్ష్మి, ప్రేమ కుమారి,నాగరత్నమ్మ కుల్లాయప్ప, సుధాకర్ . శివ శంకర్ రెడ్డి ,గంగులయ్య , రంగనాథ్ ,నారాయణ డ్రైవర్లు మోహన్ , ఈశ్వరప్ప లక్ష్మీపతి,కేశవులు బాబయ్య ,రాజమ్మ , కండక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## యువనేత.. మంత్రి నారా లోకేష్ జన్మ దినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

### - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకుని నేడు ఉదయం 9 గంటలకు పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించేవారమని, వేమన జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని వాయిదా వేశామని అందులో భాగంగానే మంత్రి నారాలోకేష్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు. మా భవిష్యత్తు నేత, దేశంలో అత్యంత ప్రతిభావంత



నాయకుడిగా ఎదుగుతున్న యువనేత నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్ బాబు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మందల శాంత కుమార్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మందల శాంతకుమార్ గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శాంత కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం చేస్తున్న సేవలను గుర్తించి.. నన్ను రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా ఎన్నికల చేయడం హర్షణీయమని తెలిపారు. ఎన్నికపై ప్రధాని నరేంద్ర మోడీ , జాతీయ అధ్యక్షులకు నితిన్ నబిన్ , రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవానంద్ , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లి..పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, సామాన్య ప్రజల సేవలో , పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

## మడకశిరలో 10వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవానికి కదలిరండి

### - నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చెన్నప్ప



**అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 21:** మడకశిర పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం నందు నేడు జరిగే మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు కు సన్నద్ధమైన విషయం తెలిసిందే నని నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వీరాపురం చెన్నప్ప అన్నారు. ఆయన మాట్లాడుతూ మడకశిరలో పదివేల మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ మహోత్సవానికి తరలిరావాలని అలానే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అంటే ఎమ్మెల్యే మాత్రమే కాదు పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనసున్న మారాజు అంటూ తెలియజేశారు. ఇందులో మండల పరిధిలోని 11 పంచాయతీ ఇళ్ల పట్టా పంపిణీ లబ్ధిదారులు 2 వేలు పైచిలుకమంది ఉండడం వారందరూ నియోజకవర్గ కేంద్రంగా జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్య పట్టాను శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పే స్వామి చేతుల మీదుగా తీసుకొనుటకు లబ్ధిదారులు తరలిరావాలని నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వీరాపురం చెన్నప్ప కోరారు.

## ఓరువాయిలో ఉచిత వైద్య శిబిరం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి పంచాయతీలో శ్రీ రమాదేవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారు తెలుగుదేశం యువ నాయకుడు సతీష్ చౌదరి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ప్రజలకు బీపీ షుగర్ వంటి రోగులతో పాటు గుండెకు సంబంధించిన రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపరితిత్తులు సమస్య ఉన్న రోగులను గుర్తించి ఆసుపత్రి యాజమాన్యం సొంత నిధులతో బస్సును ఏర్పాటు చేసి రోగులకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు.మండల బిసి అధ్యక్షుడు కదిరిసాని దేవేంద్ర గౌడ్ సతీష్ చౌదరి యాజమాన్యానికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రామలింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మడకశిరలో 10వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీ మహోత్సవానికి కదలిరండి

### - నాగవనపల్లి మంజునాథ్



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 21: మడకశిర పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణం నందు నేడు జరిగే మంత్రి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు కు సన్నద్ధమైన విషయం తెలిసిందే నని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మడకశిరలో పదివేల మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ మహోత్సవానికి తరలిరావాలని అలానే ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అంటే ఎమ్మెల్యే మాత్రమే కాదు పేద ప్రజల కష్టసుఖాలు తెలిసిన మనసున్న మారాజు అంటూ తెలియజేశారు. మాజీ మంత్రి రఘువీరా రెడ్డి అంతటి వారి నుండి కూడా ఇంత పెద్ద ఎత్తున నియోజకవర్గ కేంద్రంగా ఇంటి పట్టా పంపిణి చిరగలేదని జోస్యం చెప్పారు. జరగండిఇందులో మండల పరిధిలోని 11 పంచాయతీ ఇళ్ల పట్టా పంపిణి లబ్ధిదారులు 2 వేలు పైచిలుకమంది ఉండడం వారందరూ నియోజకవర్గ కేంద్రంగా జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వామ్య పట్టాను శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండమల తిప్పేస్వామి చేతుల మీదుగా తీసుకొనుటకు లబ్ధిదారులు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నాగవనపల్లి మంజునాథ్ కోరారు

## రాష్ట్రస్థాయి పోటీలకు వశిష్ట స్కూల్ విద్యార్థిని కె. జైష్ణవి ఎంపిక

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ప్రభుత్వ డైట్ బుక్కపట్నం వారు నిర్వహించిన రంగోత్సవ్ 2025 -26 చేతిరాత ఆంగ్లంలో అందమైన రాత పోటీలలో దాదాపు 2000 మంది ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో మండల కేంద్రంలోని వశిష్ట పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కె .జైష్ణవి విజయవాడ లో జరిగే రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ పిట్టా శివశంకర్ రెడ్డి తెలిపారు. వశిష్ట పాఠశాల నుండి ప్రతి సంవత్సరం ఆలిండియా గ్రాఫాలజిస్ట్ నిర్వహించిన కాలిగ్రఫీ అమరావతి వీడియో హబ్ నిర్వహించే నిర్వహించే కాలిగ్రఫీ పోటీలలో జాతీయ స్థాయిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించినట్లు వశిష్ట పాఠశాల అకడమిక్ డైరెక్టర్ పిట్టా పార్థ సారధి రెడ్డి తెలిపారు. పాఠశాల యందు ఐఐటి ,నీట్ ,నవోదయ ,సైనిక్, కాలిగ్రఫీ డ్రాయింగ్ ,స్పోకెన్ ఇంగ్లీష్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా



తర్ఫీదు ఇస్తున్నట్లు వశిష్ట పాఠశాల ఏవో పిట్టా సుమతి తెలియ జేశారు. అంతర్జాతీయ చేతిరాత చిత్రలేఖనం నిపుణులు వి చిన్న గంగ పను ప్రత్యేకంగా అభినందించారన్నారు. ప్రభుత్వ డైట్ ప్రిన్సిపాల్ సి ఎస్ రామకృష్ణ బుక్కపట్నం చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలపాటిదిన్నె ఆలయ ఈవోగా బి.నరసింహరాజు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలం లో ప్రసిద్ధి చెందిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయ నూతన ఈవోగా బి.నరసింహ రాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలపాటిదిన్నెఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆంజనేయ దాస్, నాగరాజు తో పాటు ఆలయ సిబ్బంది నూతన ఈవో ను పూలమాలలు శాలువతో సత్కరించారు.

## నాటు తుపాకుల కలకలం

– ముగ్గురిని వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బట్రేపల్లి అటవీ ప్రాంతం నందు గురువారం నాటు తుపాకుల కలకలం రేగింది. రాయచోటి నుంచి ముగ్గురు వ్యక్తులు నాటు తుపాకులతో బట్రేపల్లి అటవీ ప్రాంతానికి వేట కోసం వెళ్లినట్లు సమాచారం. ఫారెస్ట్ అధికారులు వారిని గమనించి అదుపు లోకి విచారిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన ముగ్గురి వివరాలను శుక్రవారం ఫారెస్ట్ అధికారులు వివరాలను వెల్లడించే అవకాశం ఉందని క్షేత్రస్థాయి అటవీశాఖ అధికారులు తెలిపారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో వినతులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గ ప్రజల నుండి నేరుగా వారి సమస్యలను తెలుసుకొని అర్జీలను స్వీకరించారు.సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజా,రైతు సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు.

## నేడే వెంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేనిలి



కుందుర్పి(మేజర్ న్యూస్) మండలకేంద్రమైన కుందుర్పి లో వెంకటేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం నేడు మధ్యాహ్నం ఒంటి గంటకు అంగరంగ వైభవంగా జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేందర బాబుతో పాటు అనేకమంది వ్యక్తులు హాజరవుతున్నారు. ప్రతిసంవత్సరం ఆనవాయితీగా మాఘశుద్ధ పంచమి రోజున బ్రహ్మీ ముహూర్తంలో జరిగే వెంకటేశ్వరస్వామి బ్రహ్మ రథోత్సవానికి ఆంధ్ర,కర్ణాటక మరియు తమిళనాడు నుండి అనేకమంది ఋతిశ్రీఅన్న హాజరవుతున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక ఎస్ఐవతీతీచ మహేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వ్యాధిగ్రస్తులు సకాలంలో వైద్య సేవలు వినియోగించుకోవాలి

-వైద్యాధికారి శివకృష్ణ




రాప్తాడు మేజర్ న్యూస్ : వ్యాధిగ్రస్తులు సకాలంలో వైద్య సేవలు వినియోగించుకుని పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ సూచించారు . గురువారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో చైల్డ్ ఫండ్ ఇండియా జిల్లా రిసోర్స్ పర్సన్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాథమిక వైద్యాధికారి శివకృష్ణ , స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ రామ్ శ్రీనివాస్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవతీతీచవి వ్యాధిగ్రస్తులను చిన్నచూపు,వివక్షతకు గురి చేయకుండా ప్రేమతో ఆదరించాలని సూచించారు . అనంతరం దాతల సహకారంతో వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది .హెచ్.ఓ శివప్రసాద్. రామాంజనేయులు, మూర్తి, నారాయణస్వామి, హస్సేన్ వలి, శ్రీరాములు, స్వప్న నాగరాజ్,నాగేంద్ర, మారుతి,విజయ్,భారతి, లక్ష్మీనారాయణమ్మ, దివ్యభారతి, రాజేశ్వరి మరియు ఆనంద్ పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత 1/19ను అమలుపరచాలి

- ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతాం..
- నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తాము పోరాడుతామని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు డిపో అధ్యక్షులు గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జోనల్ కమిటీ పిలుపుమేరకు జోనల్ వ్యాప్తంగా ఉన్న సమస్యలపై కడప డి పి టి వో మొండి వైఖరికి నిరసనగా గత 66 రోజులుగా కడప నందు నిరాహార దీక్షలు జరుగుతున్నాయని, వారికి మద్దతుగా ధర్మవరం డిపో ఆవరణము నందు దీక్షలను కొనసాగించడం జరిగిందని తెలిపారు. ఈ దీక్షలో డ్రైవర్లు బి. గోపాల్, బత్తి నన్నా, ఎం, గోపాల్, ఏం. కదిరప్ప, కండక్టర్లు ఎం రమణప్ప బి ఆథోన్ (కోచ్ బిల్డర్), బి.గోపాల్, ఎం మంజునాథ్, టి. శేషు దీక్షలో పాల్గొనడం జరిగిందని వీరందరికీ మా మద్దతును ప్రకటించడం జరిగిందన్నారు. ప్రమోషన్ ప్రక్రియ వేగవంతం కావాలని, ఉద్యోగ భద్రత 1/19 ను వెంటనే అమలు చేయాలని, ఆర్టీసీ ఉద్యోగులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఇయర్స్, స్పెషల్ గ్రేడ్లను నిలుపుదల చేసిన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని తెలిపారు. జోనల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్లను వారు తెలిపారు. ఈ నిరాహార దీక్షలకు జోనల్ వైస్ ప్రెసిడెంట్ నాగ శేఖర్, ఏఎస్. రావు, రీజినల్ చైర్మన్ ముత్యాలప్ప పాల్గొనడం జరిగిందన్నారు.

## 'రైల్వే రన్నింగ్ సిబ్బంది సమస్యలపై కదిలిన యాజమాన్యం..''

– ఫలిస్తున్న కార్మిక నిరసనలు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రన్నింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై రైల్వే యాజమాన్యంలో చలనం ప్రారంభమైంది. రైల్వేజోన్ లో పనిచేస్తున్న రన్నింగ్ సిబ్బంది దీర్ఘకాలంగా సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీంతో దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు జోన్ పరిధిలోని అన్ని డివిజన్లలోని క్రూ లాబీల ఎదుట నెల 19 నుంచి 25 వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవ్వాలని ఇచ్చిన పిలుపు మేరకు రన్నింగ్ సిబ్బంది నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరవుతునే తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఈనేపథ్యంలో స్పందించిన రైల్వే యాజమాన్యం ఎట్టకేలకు హ్యాండిక్యాప్డ్, పైలట్ సెక్షన్ల గుర్తింపు విధానంలో మార్పులు చేయాలని పేర్కొంటూ దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీచేశారు. రైల్వే జోన్ లో హ్యాండిక్యాప్డ్, పైలట్ సెక్షన్ల గుర్తింపు విధానాన్ని సరళీకృతం చేయాలని రైల్వే యాజమాన్యం నిర్ణయించింది. ఈమేరకు జీఎం ఛాంబర్ లో జరిగిన సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు సి ఎం ఎస్ లో లభ్యమయ్యే వాస్తవ వివరాల(డేటా) ఆధారంగా ప్రతి డివిజన్ లో కొత్తగా హ్యాండిక్యాప్డ్, పైలట్ సెక్షన్లను గుర్తించాల్సి ఉంటుంది. డివిజన్ల నుంచి అందిన ప్రతిపాదనల ఆధారంగా, 2026--27 సంవత్సరానికి సంబంధించిన తుది జాబితాను ప్రధాన కార్యాలయం ప్రకటించనుంది. ఒకసారి జాబితా వెల్లడించాక, ట్రాఫిక్ విధానం వ్యవస్థలో మార్పులు జరిగితే మినహా ఆయా సెక్షన్లలో మార్పులు ఉండవని అధికారులు తెలిపారు. అవసరమైతే మాత్రమే సెక్షన్లను చేర్చడం లేదా తొలగించడం జరుగుతుందని తమ ఉత్తర్వులలో స్పష్టం చేశారు. అన్ని డివిజన్ల వాస్తవ డేటా ఆధారంగా నిష్పక్షపాతంగా సెక్షన్ల గుర్తింపు చేపట్టాలని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను వారం రోజుల్లో చీఫ్ ఎలక్ట్రికల్ లోకోమోటివ్ ఇంజనీర్ (సి ఇ ఎల్ ఇ) కు పంపించాలని సూచించారు. త్వరితగతిన ఆదేశాలను అమలు చేయాలని రైల్వే యాజమాన్యం అన్ని డివిజన్లకు ఆదేశాలు జారీ చేసింది.

## హిందూపురంలో ఐ ఐ ఎఫ్ ఎల్ 2వ బ్రాంచ్ ప్రారంభం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం, ధనలక్ష్మి రోడ్?లో ఐ ఐ ఎఫ్ ఎల్ (గోల్డ్ లోన్) 2వ బ్రాంచ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. వేదమంత్రాలతో పూజలు చేసి బ్రోచర్లు విడుదల చేశారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ కుమార్, టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, ఎమ్మెల్యే పిఏ బాలాజీలు రిబ్బన్ కట్ చేసి బ్రాంచ్?ను ఉద్ఘాటించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం ఈ బ్రాంచ్ ప్రారంభం శుభపరిణామమని చైర్మన్ అన్నారు. గోల్డ్ లోన్లు, వ్యాపార రుణాలు తక్కువ వడ్డీతో అందిస్తామని స్థానిక మేనేజర్ షామీర్ భాష తెలిపారు.దేశవ్యాప్తంగా 4 వేల బ్రాంచుల్లో హిందూపురం 1వ బ్రాంచ్ సంవత్సరానికి 20 కోట్ల టర్నోవర్ సాధిస్తోందని, మెరుగైన సేవలకు 2వ బ్రాంచ్ తెరిచామని ఆయన పేర్కొన్నారు.కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు ప్రెస్ వెంకటేష్, సుమో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్– గ్రామీణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి శశి భూషణ్ కుమార్ , డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓఎస్డి వెంకట కృష్ణ లు గురువారం రాష్ట్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, ప్రధాన కార్యదర్శి బందెల రమేష్, హోనరీ ప్రెసిడెంట్ కస్తేటి నాగరాజు, పబ్లిసిటీ సెక్రటరీ రవి కుమార్, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, నాగరాజు, మెంబెర్స్ కమల్, వినయ్ పాల్, డానియెల్ పాల్గొన్నారు.





## మండల కన్వీనర్ కాలువ సన్నన్న జన్మదిన వేడుకలు

గుమ్మగట్ట,మేజర్ న్యూస్: గురువారం గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాలువ సన్నన్న స్వగృహంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కాలువ సన్నన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.కన్వీనర్ కాలువ సన్నన్న గారి జన్మదినం పురస్కరించుకుని రాయదుర్గం పట్టణంలో రామకృష్ణ వృధాశ్రమం నందు నిరాశ్రయులకు అన్నదానం చేశారు. మరియు గుమ్మగట్ట మండలంలో వివిధ గ్రామాల్లో పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి విద్యార్థులు మధ్య గ్రామ నాయకులు సన్నన్న పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలను ఎంఈఓలు నరసింహరాజు,శివప్రసాద్ తనిఖీ చేయడం జరిగింది.టెన్త్ విద్యార్థులకు వందరోజుల యాక్షన్ ప్లాన్ గురించి ఎస్ఐవతీతీచ గీతారాణి తో చర్చించారు.ప్లాన్ తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు.టెన్త్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులకు చెందిన ల్యాబ్ ని వారు పరిశీలించారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి పోవడానికి విద్యనే అసలు సిసలైన ఆయుధమని తెలియజేశారు. అనంతరం వంట సరుకులను వంటగదిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడి, గుడి వద్ద బెల్ట్ షాప్‌లపై దాడి.

### 92 మద్యం బాటిళ్లు స్వాధీనం

**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గుడి,బడి దగ్గరలో మద్యం బాటిల్ అమ్ముతున్న వ్యక్తులపై ఎసచవతీతీచ మహేష్ ఆధ్వర్యంలో దాడి చేసి వారి వద్దనున్న 92 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు. పాఠశాలలు, దేవాలయాలకు కనీసం 100 మీటర్లదూరం వరకు ఎలాంటి మద్యం విక్రయించకూడదన్న ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి మద్యం విక్రయిస్తున్న వారిపై దాడి చేసి మద్యంబాటిళ్లు స్వాధీనం చేసుకోని ఇద్దరుపై కేసు నమోదు చేసినట్లు ఎసచవతీతీచ తెలిపారు.

## మైక్రో ఫైనాన్స్ మోసాలపై అవగాహన కార్యక్రమం



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో మైక్రో ఫైనాన్స్ ఆన్?లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్ నెట్?వర్క్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్ నెట్?వర్క్ ప్రతినిధి రమేష్ మాట్లాడుతూ.. ఆన్?లైన్ ద్వారా జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు ప్రధానంగా కేవైసీ ఇతర బ్యాంకు లావాదేవీలకు సంబంధించి మైక్రో ఫైనాన్స్ లో జరుగుతున్న మోసాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వీటిలో భాగంగా మైక్రో ఫైనాన్స్ లావాదేవీలు కంపెనీల వివరాలు దీనిలో జరిగే ప్రణాళికాబద్ధమైన వివరాలను వివరించడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో క్రెడిట్ యాక్సిస్ గ్రామీణ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ గౌస్ పీర్, శ్రీనివాస బాబు, కరుణాకర్, అనిల్, నరేంద్ర, కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చూద్దాం : ఎంపీపీ వెంకటరత్నమ్మ

### మృతిచెందిన కో ఆప్షన్ మెంబర్ కు ఆహ్వాన పత్రిక అందించారు ...



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లేపాక్షిలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సమావేశంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు , ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటరత్నమ్మ మాట్లాడుతూ రాబోయే కాలంలో వేసవికాలం వస్తుందని నీటి ఎద్దడి లేకుండా గ్రామాల్లో చర్యలు చేపట్టాలని ఆమె కోరారు , ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులు మాట్లాడుతూ ఆ శాఖలకు సంబంధించిన పథకాలను వివరించారు , అనంతరం వైస్ ఎంపీపీ అంజినరెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన కో ఆప్షన్ మెంబర్ కు సంతాపం తెలిపేందుకు ఒక అధికారి కూడా రాకపోవడం చాలా దురదృష్టకరమని, మృతి చెందిన విషయం అధికారులకు తెలియకుండానే వారి ఇంటికి ఆహ్వాన పత్రిక తీసుకు వెళ్లినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కోడిపల్లి ఎంపీటీసీ గంగాధర్ మాట్లాడుతూ మా గ్రామంలో డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు కూడా లేవని తెలిపారు, ఆ తర్వాత తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు , రీ సర్వే మాట్లాడడం జరిగింది, కొండూరు ప్రాంతంలో సెజ్ కోసం భూములు ఏ పి ఐ ఐ సి ద్వారా సేకరిస్తున్నామని త్వరలోనే గ్రామంలో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లీలావతి, జడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ ,ఎంపీడీవోఏ శ్రీనివాస్, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, సర్పంచ్ అశ్వత్ నారాయణ, మండల స్థాయి అధికారులు ఎంఈఓ నాగరాజు నాయక్, అగ్రికల్చర్ అధికారి శ్రీలత, ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, విజయ్, మల్లికార్జున, సాయి ప్రసాద్, దుర్గయ్య, రమేష్, శశికళ, హౌసింగ్ ఏఈ నరేష్ తదితర అధికారులు , నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్పెల్ - బి జోనల్ స్థాయి పోటీలు..



ఆర్ నిఖిలేశ్వర్
6 వ తరగతి



ఎం వెంకటలక్ష్మి
7 వ తరగతి



పి నందిత
9వ తరగతి



వై వీణ మాధురి
ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ మార్గదర్శకాలకనుగుణంగా గురువారం కడప జోన్ విద్యాశాఖ ఆధ్వర్యంలో కడప లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్పెల్ బి జోనల్ స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీ కార్యక్రమంలో అనంతపురం నుండి జిల్లా స్థాయిలో 20న నిర్వహించబడిన కార్యక్రమంలో గెలుపొందిన తరగతుల వారీగా 7గురు విద్యార్థులు ఈ జోనల్ స్థాయి కాంపిటీషన్ కు హాజరు అయ్యారు. ఈ జోనల్ స్థాయి కాంపిటీషన్ లో అనంతపురం జిల్లా నుండి క్రింది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు.

### రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులు..

జోన్ లో 6 వ తరగతి లో ఆర్ నిఖిలేశ్వర్ ఏపీఎంఎస్ రాప్తాడు, మొదటి ర్యాంక్, జోన్ లో 7 వ తరగతిలో ఎం వెంకటలక్ష్మి జడ్పీహెచ్ఎస్ గొడసలపల్లి , మొదటి ర్యాంక్ జోన్ లో 9 వ తరగతిలో పి. నందిత ఎసచవతీతీచర్కె మునిసిపల్ స్కూల్ గుంతకల్, రెండవ ర్యాంక్. జోన్ లో జూనియర్ ఇంటర్మీడియట్ లో వై. వీణ మాధురి ఏపీఎంఎస్ ఎల్లనూరు , రెండవ ర్యాంక్ సాధించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు.

## జాతీయస్థాయిలో విజయం సాధించడమే లక్ష్యం

**-బండమీద పల్లిలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు శిక్షణ**
**-బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ వెంకటేష్**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** జాతీయస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ లో విజయం సాధించడమే లక్ష్యమని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ వెంకటేష్ అన్నారు. రాష్ట్రస్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి ఎంపికైన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు జిల్లా సెక్రెటరీ వెంకటేష్ సొంత గ్రామమైన బండిమీద పల్లి గ్రామంలో సొంత ఖర్చుతో రాష్ట్రంలోని నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులకు ఈనెల 17 నుండి 27వ తేదీ వరకు పది రోజులపాటు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రశాంతమైన వాతావరణంలో శిక్షణ ఇస్తే మానసిక ఉల్లాసంతో క్రీడల్లో రాణిస్తారని , బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కౌసుముద్దీన్ , డిస్టిక్ ప్రెసిడెంట్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారని శిక్షణలో భాగంగా క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారని క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా గ్రామీణ ప్రాంతంలో మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా అసోసియేషన్ క్రీడాకారులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, పీఈటీ వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం..!

- రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దు..
- చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుంది..
- డిటిసి వీర్రాజు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** సమష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం అని జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా మండల పరిధిలోని భోగసముద్రం గ్రామంలోని అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో గురువారం రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. అల్ట్రాటెక్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో డ్రైవర్లకు, కార్మిక సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వీర్రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిటిసి మాట్లాడుతూ హెల్మెట్,సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపడం శ్రేయస్కరమని అన్నారు. పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం సరికాదు అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపడం ప్రమాదకరమని అన్నారు. రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనాలకు సంబంధించి డ్రైవర్లు క్రమం తప్పకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. అనంతరం తాడిపత్రి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం నందు ఐటీఐ కళాశాల విద్యార్థులు, కార్యాలయానికి లైసెన్స్ కోసం వచ్చిన వ్యక్తులతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు.రోడ్డు భద్రతను సరదాగా తీసుకోవద్దని, చిన్న నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, రాజగోపాల్ అల్ట్రాటెక్ కర్మాగార సిబ్బంది, డ్రైవర్లు, ఐటీఐ కళాశాల విద్యార్థులు, ఉక్కుకర్మాగార సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 30 లక్షల బాకీ పేరుతో మూడు నెలలు చాకిరీ

## జిల్లా ఎస్పీ జోక్యంతో విముక్తి

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో బీహార్ తరహా అరాచక పాలనకు తెరలేచింది. చిట్టి డబ్బుల వివాదాన్ని అడ్డుపెట్టుకుని ఒక మహిళా నాయకురాలు లేడీ డాన్?లా వ్యవహరిస్తూ వృద్ధుడు, ఆయన కూతురిని బానిసలుగా నిర్బంధించిన ఘటన కలకలం రేపుతోంది. గుంతకల్లులో నివాసముండే ఒక వృద్ధుడు గత 30 సంవత్సరాలుగా ఫోటో స్టూడియో నిర్వహిస్తూ నిజాయితీగా జీవనం సాగిస్తున్నారు. తన స్వశక్తితో స్టూడియో ఏర్పాటు చేసి వేలాది కుటుంబాలకు జ్ఞాపకాలను అందించిన ఆయన జీవితం ఒక్కసారిగా కుదేలైంది. ఆ వృద్ధుడి కూతురు చిన్న చిన్న చిట్టీలు వేస్తూ సుమారు 15 మంది వద్ద 30 లక్షల రూపాయలు బాకీ పడింది.డబ్బులు రాకపోవడంతో బాధితులు స్థానికంగా ప్రభావం ఉన్న ఓ మహిళా నాయకురాలి వద్దకు వెళ్లారు. అక్కడే కథ మలుపు తిరిగింది.ఆ మహిళ రెచ్చిపోయి వృద్ధుడిని, ఆయన కూతురిని తన ఇంటికి "పంచాయతీ" పేరుతో పిలిపించి, 30 లక్షలు ఇచ్చేవరకు తన ఇంట్లో చాకిరీ చేయాలంటూ ఆదేశించింది.

### మూడు నెలల బానిస బతుకు?

గత మూడు నెలలుగా వృద్ధుడి కూతురిని తన ఇంట్లోనే ఉంచుకుని గృహ పనులు చేయిస్తూ, తీవ్ర మానసిక వేధింపులకు గురిచేసింది. వృద్ధుడు ఎన్నిసార్లు కాళ్లవేళ్లపడి వేడుకున్నా కనికరం చూపలేదు. ఒక దశలో నెల రోజుల తర్వాత, 50 వేల రూపాయలు తీసుకుని వృద్ధుడిని మాత్రమే విడుదల చేసి, "30 లక్షలు ఇస్తేనే నీ కూతురిని పంపిస్తాను" అంటూ తెగేసి చెప్పింది.

### కోటి విలువైన స్టూడియో కూడా సరిపోదా?

తాను ఎంతో కష్టపడి సంపాదించుకున్న ఫోటో స్టూడియో విలువ సుమారు కోటి రూపాయలు ఉంటుందని, "ఆస్తిని తీసుకుని 30 లక్షలు జమ చేసుకుని మిగిలిన డబ్బు ఇవ్వండి" అంటూ వృద్ధుడు కాళ్లవేళ్లపడ్డాడు. అయినా లేడీ డాన్ కరుణించలేదు.




### ఎస్పీకి ఫిర్యాదు,వెంటనే స్పందన!!

దిక్కుతోచని పరిస్థితిలో వృద్ధుడు, బంధువుల సహాయంతో జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి సంబంధిత సీఐకి ఆదేశాలు జారీ చేశారు. "ఇలా బానిసలుగా ఉంచడం చట్టవిరుద్ధం. తక్షణమే బాధితులను విడిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అంటూ తీవ్రంగా మందలించారు.

### ఎస్పీ చొరవతో విముక్తి!!

ఎస్పీ జగదీష్ చొరవతో వృద్ధుడు, ఆయన కూతురు బానిస బతుకుల నుంచి బయటపడి ఊపిరి పీల్చుకున్నారు.

### ఇంకా కొనసాగుతున్న ఆవేదన

అయితే గుంతకల్లులో స్థానికంగా న్యాయం జరగకపోవడంతో బాధితులు మరోసారి జిల్లా ఎస్పీని ఆశ్రయించగా, "బాధిత మహిళను పూర్తిగా విడిపించాలా లేకపోతే కఠిన చర్యలు తప్పవు" అంటూ ఎస్పీ సీరియస్ అయ్యారు.మీడియా ముందు బాధితులు మాట్లాడుతూ.. "పోలీసులు మాకు న్యాయం చేశారు. కానీ లోకల్?గా ఉన్న కొందరు మాత్రం పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. డబ్బులు మేము కచ్చితంగా చెల్లిస్తాం కానీ ఇలా బానిసలుగా పెట్టుకోవడం తగదు" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

### సర్వత్రా విమర్శలు!!

కట్టుదిట్టమైన చట్టాలు ఉన్న ఆధునిక యుగంలో కూడా గుంతకల్లులో లేడీ డాన్ రాజ్యం నడవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# తప్పుడు జనన, మరణ ధ్రువపత్రాలను రాష్ట్ర కార్యాలయానికి పంపిన అధికారులు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** గత ఏడాది డిసెంబర్ నెలలో వెలుగు చూసిన ఫేక్ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను జిల్లా అధికారులు స్వాధీనం చేసుకొని వాటిని రాష్ట్ర జనన మరణాల రిజిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి పంపనున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ ఫిరోజాబేగం, (స్టాటిస్టికల్ అధికారి) నోడల్ అధికారి కళాధర్ తెలిపారు. గత ఏడాది డిసెంబర్ 2న, రిజిస్ట్రేషన్ పోర్టల్ ను వినియోగించి, అమరాపురం మండలం కామిరేపల్లి, ఆగలి మండలం రమణపల్లి, బత్తలపల్లి మండలం పోట్లమర్రి పంచాయతీలలో వేల సంఖ్యలో జనన ధ్రువపత్రాలను మంజూరు చేసినట్లు వారు గుర్తించారు. వీటిపై జిల్లా అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా అదే నెలలో జనన మరణాల రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కామిరేపల్లిలో 4082 జనన ధ్రువపత్రాలను మంజూరు చేయగా వాటిలో 4035 ను గుర్తించి రద్దు చేశారు. ఇదే క్రమంలో బత్తలపల్లి మండలం పోట్లమర్రి పంచాయతీలు గత ఏడాది డిసెంబర్ 11న తప్పుడు ధ్రువీకరణ పత్రాలను 1982, రిజిస్ట్రేషన్ చేసినట్లు గుర్తించారు. వాటిలో 1978 జనన ధ్రువపత్రాలను ఫేక్ సర్టిఫికెట్లుగా గుర్తించి. వాటిని రద్దు చేశారు. అదేవిధంగా ఆగలి మండలం రమనేపల్లి గ్రామపంచాయతీలు 2904 జనన ధ్రువపత్రాలను జారీ చేయగా వాటి సైతం రద్దు చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా మూడు పంచాయతీల్లో అత్యధికంగా జనన ధ్రువపత్రాలను మంజూరు చేసినట్లు పరిశీలనలో అధికారులు తేల్చారు. వాటిపై జిల్లా జనన మరియు మరణ ధ్రువపత్రాల రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికారులు, శ్రీ సత్య సాయి జిల్లా చీఫ్ రిజిస్ట్రర్ ( జనన మరియు మరణ) ఆదేశాల మేరకు వీటి పరిశీలన నిర్వహించి జిల్లాలోని 555 పంచాయతీలలో, ఆరు మున్సిపాలిటీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనన మరణాల ధ్రువపత్రాల యూనిట్ ల లాగిన్లను గత నెలలో బ్లాక్ చేసి తిరిగి రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన సిఫారసు తీసుకొని జిల్లా రిజిస్టర్ బర్త్,డ డెత్ కార్యాలయం లో వివరాలు సమర్పించి సరిచూసుకున్న మీదట లాగిన్ ను ఆక్టివేట్ చేయాలని నిర్ణయించు కొన్నారు. ఈ నేపథ్యంలో గత నెల నుండి ఏ పంచాయతీ కార్యాలయాల్లో జనన, మరణ ధ్రువపత్రాల మంజూరు చేయలేదు. ఇంతవరకు జిల్లాలో 472 పంచాయతీలకు 425, పంచాయతీల కార్యదర్శి లాగిన్ ను అప్డేట్ చేసుకున్నారు మిగిలినవారు ఇంకా చేసుకోలేదని వారు తెలిపారు. రద్దుచేసిన సర్టిఫికెట్లను జిల్లా రిజిస్టర్కు సమర్పించారు. వాటిని జిల్లా రిజిస్టర్ జిల్లా డి ఎమ్ ఓ హెచ్ ఓ,నోడల్ ఆఫీసర్ పరిశీలించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య రిజిస్టర్ జనన మరణ ధ్రువపత్రాల డైరెక్టర్ వైద్య శాఖకు పంపనున్నారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా వైద్యాధికారి ఫిరోజా గతంలో జరిగిన తప్పుడు జనన ధ్రువపత్రాల రిజిస్ట్రేషన్, గ్రూప్ పత్రాలు మంజూరు చేసిన పంచాయతీ అధికారులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఇకపై ఎలాంటి తప్పుడు ధృవపత్రాలను మంజూరు చేసిన, ఆయా పంచాయతీ కార్యదర్శులదే బాధ్యత అవుతుందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు.

# క్రాంతి చైతన్యను బేషరతుగా విడుదల చేయాలి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్ పట్టణంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అడ్వకేట్ క్రాంతి చైతన్య, అడ్వకేట్ శ్రీమన్నారాయణ, అడ్వకేట్ చిలక చంద్రశేఖర్, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు, రాజశేఖర్ ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమాని మోహన్ కృష్ణ మరికొంతమంది మీద రాజ ద్రోహం నేరం కేసులను 9/1/2026 తేదీన కుట్రపూరితంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బనాయించి అడ్వకేట్ క్రాంతి చైతన్యను, మోహన్ కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించడం జరిగినదనీ, కూటమి ప్రభుత్వం యొక్క దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ మాట్లాడారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ఓపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. పౌరహక్కుల సంఘం





ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో గత 50 సంవత్సరాలుగా భారత రాజ్యాంగం పౌరులకు కలిపించిన ప్రాథమిక హక్కులు ఆర్టికల్ 21 జీవించే హక్కు ఆర్టికల్ 14 చట్టం ముందు అందరూ సమానత్వమని అన్నారు. ఆర్టికల్ 19 ఒక వ్యక్తి ఎక్కడైనా స్వేచ్ఛగా జీవించవచ్చు మాట్లాడవచ్చనీ, విద్య వైద్యం ప్రజా సంక్షేమం విషయాల మీద పౌరులకు ఎక్కడ ఇబ్బంది కలిగిన ప్రజల పక్షాన గట్టిగా మాట్లాడడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు సత్తార్ భాష, నారాయణ, వశికేరి, పిడిఎస్యు సభ్యులు రోహిత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ సందేశ యాత్రకు సహకరించండి..

## ●మహాత్మా గాంధీ సిద్ధాంతాలు భవిష్యత్తుకు మార్గదర్శకాలు ●నీలకంఠాపురం రఘువీరారెడ్డి

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం రఘువీరారెడ్డి చేపట్టిన గాంధీ సందేశ యాత్ర మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 28 29 30 తేదీలలో సత్యసాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామం నుంచి హిందూపురం గాంధీ చౌక్ వరకు మూడు రోజులపాటు మహాత్మా గాంధీ సందేశ యాత్ర పేరుతో పాదయాత్ర చేయాలని నిర్ణయం తీసుకున్నారు ఈ సందేశ యాత్రకు రాజకీయాలకు అతీతంగా ఈ పాదయాత్ర చేపట్టాలని మహాత్మా గాంధీ అభిమానులు నా యొక్క మిత్రులు సహచరులు తదితరులు ఈ పాదయాత్రలో పాల్గొని శాంతి సామరస్యం మానవత సమతలను కోరుకునే వారంతా నేను తలపెట్టిన ఈ మహాత్మా గాంధీ సందేశ యాత్రకు సహకరించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానని మీడియా సమావేశంలో తెలియజేశారు.అనంతరం రఘువీరారెడ్డి మాట్లాడుతూ నేను ఈ సందేశ యాత్రను సంకల్పించడానికి గల కారణం ఇటీవల నేను నా కుటుంబంతో కలిసి శ్రీలంకలోని శాంకరీదేవి శక్తి పీఠాన్ని సీతమ్మవాటికను సందర్శించాను అక్కడి స్థానిక ప్రజలతో మాట్లాడినప్పుడు గాంధీ జయంతిని మేమందరం కలిసి పండుగల జరుపుకుంటామని తెలియజేశారు వారు చెప్పిన మాటలు విన్నాక నేను చాలా భావోద్వేగానికి లోనయ్యాను పరాయి దేశంలో కూడా మహాత్మా గాంధీ పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకు మనసు పులకరించింది అంతులేని సంతోషంతోపాటు ఆశ్చర్యం కూడా కలిగింది అప్పటినుండి అక్కడి ప్రజలు చెప్పిన మాట మదిలో వెదులుతూనే ఉంది అన్నారు. మహాత్మా గాంధీ కులాలకు మతాలకు ప్రాంతాలకు భాషలకు అతీతంగా యావత్ దేశ ప్రజలందరిలో తామంతా భారతీయులమనే ఏకొన్ముఖభావనను కలిగించిన మహా తపస్వి గాంధీ ఆయన ఆలోచనలు నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అంతేకాకుండా 200 వందల ఏళ్ల బ్రిటిష్ వలస పాలనలో బానిసత్వాన్ని అనుభవించిన భారతదేశాన్ని దాస్య శృంకలాల నుండి విముక్తం చేసేందుకు ప్రజలందరినీ ఐక్యం చేసి మహోన్నత స్వతంత్రోద్యమాన్ని నిర్మించిన మహా నాయకుడు మహాత్మ గాంధీ పోరాట స్ఫూర్తితో ఆనాటి స్వతంత్రోద్యమంలో పాల్గొన్న కోట్లాది కుటుంబాలలో మా కుటుంబం కూడా ఒకటి మాపెదనాన్న దివంగత శ్రీరామరెడ్డి స్వతంత్ర పోరాటంలో పాల్గొని జైలుకెళ్లాడు అప్పటి కాలంలో హిందూపురానికి మహత్మ గాంధీ వచ్చినప్పుడు మాతండ్రి దివంగత కావేరప్ప నీలకంఠాపురం గ్రామం నుంచి కాలినడకన హిందూపురానికి వెళ్లి గాంధీ గారి సందేశాన్ని విని రావడంతో పాటు గాంధీ స్ఫూర్తితో





నీలకంఠాపురం గ్రామంలో దళితులందరినీ దేవాలయ ప్రవేశం చేయించాడు మా పెద్దలు చెప్పిన ఆనాటి విషయాలన్నీ మళ్లీ మళ్లీ నాకు గుర్తుకు వస్తున్నాయి.అందుకని త్యాగమూర్తి స్ఫూర్తి ప్రదాత మహాత్మా గాంధీ సందేశ యాత్రను ఈనెల 28వ తేదీ బుధవారం ఉదయం9గంటలకు నీలకంఠాపురం నుండి పాదయాత్ర ప్రారంభించి అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు మడకశిర సిద్ధార్థ స్కూల్ నందు సభ సాయంత్రం బుల్లసముద్రం చేరుకొని రాత్రికి అక్కడే బస చేసి29గురువారం9గంటలకు బుల్లసముద్రం నుండి పాదయాత్ర ప్రారంభించి మధ్యాహ్నం రెండు గంటలకు ధనాపురం క్రాస్ మీదుగా పాదయాత్ర ప్రారంభించి సాయంత్రానికి సేవ మందిర్ చేరుకుని రాత్రి బస చేసి30 శుక్రవారం ఉదయం10గంటలకు సేవ మంది నుండి పాదయాత్ర ప్రారంభించి ఉదయం 11:30నుండి12గంటలకు చర్చి రోడ్డు మీదుగా హిందూపురం గాంధీ చౌక్ చేరుకొని సభా నిర్వహించడం జరుగుతుందని ఈ సందేశ యాత్రకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియజేశారు.



## కేఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల
# హాస్టల్ కమిటీ సమావేశం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ కమిటీ సమావేశాన్ని గురువారం స్థానిక కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలత అధ్యక్షతన నిర్వహించారు. వసతి గృహంలో ఆడపిల్లల భద్రత కల్పిస్తున్న ఏకైక మహిళా డిగ్రీ కళాశాల అని, అలాగే ఏ రకంగాను విద్యార్థినీలకు ఆర్థిక భారం లేదన్నారు. కోర్స్ కాలం పూర్తి కాగానే వారు చెల్లించిన రుసుముల మిగిలిన రుసుమును తప్పనిసరిగా తిరిగి చెల్లిస్తున్నామన్నారు. విద్యార్థి సంఘాలు ఇచ్చిన వినతి పత్రాన్ని పరిశీలించి వచ్చిన ఆరోపణలను విచారించి సమస్యలను తప్పక పరిష్కరిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలత అన్నారు.

## మంజునాథ్ ఆచూకీ తెలపండి..



**అనంతపురం మేజర్ న్యూస్:** సిండికేట్ నగర్ కు చెందిన మతిస్థిమితం లేని మంజునాథ్ అనే వ్యక్తి ఈనెల 16వ తేదీ నుంచి కనిపించడం లేదని అనంతపురం రూరల్ పోలీసులకు నాగభూషణం అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. బంధువుల ఇల్లులు బస్టాండ్ రైల్వే స్టేషన్లో గాలించిన అతని ఆచూకీ లభించలేదని, కావున మా బాబాయ్ మంజునాథ్ ఆచూకీ తెలపాలని కోరారు. ఆచూకీ తెలిసినవారు నాగభూషణం 9963363503 నంబర్ లేదా రూరల్ పోలీసులను సంప్రదించాలని బాధితులు కోరారు.

## ఆర్టీసీ రీజినల్ చైర్మన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాల కార్పొరేషన్ డైరెక్టర్



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా అధ్యక్షుడు, కడప ఆర్టీసీ రీజినల్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన పూల నాగరాజు ను అనంతపురం జిల్లా తెదేపా కార్యాలయంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ కొంకరి కమలమ్మ గురువారం మర్యాదపూర్వం కలిశారు. అనంతరం జిల్లాలో పార్టీలో చురుగ్గా పాల్గొంటున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్ కమలమ్మ పాల్గొన్నారు. అనంతరం పూల నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఆర్ట్స్ కళాశాలలో భూసార పరీక్షలపై
# శిక్షణ తరగతులు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో ప్రధానమంత్రి ఉచ్చితర్ శిక్ష అభియాన్ పథకం కింద 50 మంది విద్యార్థినుల కు భూసార పరీక్షల పై శిక్షణ కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహించారు. కళాశాల, ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ మధ్య జరిగిన అవగాహన ఒప్పందంలో భాగంగా కళాశాల కమిషనరేట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భూసార పరీక్షలపై పై 50 మంది విద్యార్థినులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల బొటానికల్ గార్డెన్ లో గల మట్టి నమూనాలను సేకరించి ఆ నమూనాలను విశ్లేషించే విధానం వివరించారు. ఇదే పద్ధతిలో రైతు పొలాలలో సేకరించిన మట్టి యొక్క నాణ్యతను పరీక్షించి ఎరువులను సిఫార్సు చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా రసాయన శాస్త్ర విభాగంలో వివరించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పద్మశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులకు డ్రోన్ శిక్షణ తరగతులు, భూసార పరీక్షల విశ్లేషించే విధానాన్ని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మహిళలకు ఉచితంగా శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు తెలిపారు. ఏరీస్ ఆగ్రో కంపెనీ నుండి కంపెనీ జోనల్ మేనేజర్ శ్రీనివాసులు నాయుడు, రామచంద్ర , నీరజ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ సహదేవుడు, కోఆర్డినేటర్ శ్రీ టీ. జితేంద్ర, ఇతర అధ్యాపకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని 50 మంది విద్యార్థులకు పూర్తి ఉచితంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రజకులకు వన్ క్యాటగిరి కరెంటు మీటరు ఇవ్వాలి

**– రజక వృత్తిదారుల సమాఖ్య**



**అనంతపురము టౌన్ మేజర్ న్యూస్ :** మురికి బట్టలు ఉతికే రజకులకు టు కేటగిరి కరెంట్ మీటర్ తొలగించి వన్ కేటగిరి కరెంటు మీటర్ ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ కి రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ పేద రజకులకు ఇచ్చిన టు క్యాటగిరి మీటర్ ని తొలగించి వన్ కేటగిరి మీటర్ ని వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. రజకులకు టూ క్యాటగిరి మీటర్ ఇస్తే రజకులంతా నష్టం కలుగుతుందే తప్ప లాభం లేదన్నారు. రేకుల గుడిసెలో ఉంటున్న సి నారప్ప రాము జిల్లా లో రజకుల కొట్టాలకు టూ క్యాటగిరి కరెంటు మీటర్ ఇవ్వడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. రజకులకు కరెంట్ మీటర్లు టూ క్యాటగిరి ఇవ్వడంతో రజకులు ఆందోళన చెందుతున్నారని ఇది సరైనది కాదని వెంటనే వన్ ప్లస్ కేటగిరి మీటర్ ఇవ్వాలని అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. లేని పక్షంలో రజకులంతా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, సిపిఐ నాయకులు బండి వెంకట్ రాముడు ,రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు టిసి పెయింటర్ భూషణ, తదితరులు పాల్గొన్నారు.